WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం 03 ఆగస్టు 2025

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 216
పేజీలు: 08 | వెల: రూ.2:00




## 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ

వారణాసి,ఆగస్ట్2(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు

మిగతా 2 లో..



## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

కేటీఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్2(సాక్ష్యం): మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్ ఇచ్చింది. మంత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కోర్టు ఆదేశాలు

మిగతా 2 లో..

# ప్రపంచంతో పోటీపడుదాం

## ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీ

- క్రీడల్లో తెలంగాణ యువత రాణించాలి
- చదువుతో పాటు ఆటల్లోనూ మేటి కావాలి
- యువత పెడదోవపట్టకుండా క్రీడల్లో ప్రోత్సాహం
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీని ఆవిష్కరించిన సీఎం

హైదరాబాద్,ఆగస్ట్2(సాక్ష్యం): ప్రపంచంతో పోటీ పడాలనే స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లోనూ యువత రాణించాల్సిన అవసరం ఉ ఒదన్నారు. క్రీడా విధానం లేకపోవడం వల్ల పట్టణ ప్రాంతాల్లోని యువత పెడదోవ పడుతు న్నారని, క్రీడలను ప్రోత్సహించక పోవడం వల్లే యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. శనివారం హెచ్ఐసీసీలో జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ'ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశంలో నూతన విధానాన్ని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంతో పోటీపడే మనం..

మిగతా 2 లో..



## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

- సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం
- దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్
- పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది
- రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ
- 75ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ
- మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం
- కాంగ్రెస్ న్యాయ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్2(సాక్ష్యం): దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని

మిగతా 2 లో..



# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా

- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు
- ముస్లిం రిజర్వేషన్లతో బీసీల కోటాకు గండి
- కేంద్రం, బీజేపీలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం
- ఎంతమంది బీసీలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బీజేపీ నేతల డిమాండ్



హైదరాబాద్,ఆగస్ట్2(సాక్ష్యం): రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజ మెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉ ద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు.

మిగతా 2 లో..

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

## ప్రజలను తప్పదోవ పట్టించే వ్యాఖ్యలు

- మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తేలుస్తారు
- కేటీఆర్‌తో రహస్య భేటీ తరువాతనే తెరపైకి బనకచర్ల
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు



కొల్లాపూర్,ఆగస్ట్2(సాక్ష్యం): బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్లు వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడుతోందని

మిగతా 3 లో..

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

- బీజేపీకి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు
- రిగ్గింగ్ ఆధారాలు మావద్ద ఉన్నాయి
- తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం
- అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం
- కాంగ్రెస్ న్యాయసమీక్ష సదస్సులో రాహుల్

న్యూఢిల్లీ,ఆగస్ట్2(సాక్ష్యం): మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు.



కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని

మిగతా 3 లో..

## పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పడు లెక్కలు

ఖరీఫ్ కేటాయింపులు 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే

- ఇప్పటికే 2.24 లక్షల మెట్రిక్ టన్నుల లోటు
- కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ఆగస్ట్2(సాక్ష్యం): పార్లమెంట్ సాక్షిగా యూరియా సరఫరాపై తప్పుడు లెక్కలు చెప్పడం శోచనీయమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు అన్నారు. రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించి, పార్లమెంట్ లో మాత్రం 20.20 లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటు–లో ఉందని చెప్పడం వలన రాష్ట్ర రైతులు అయోమయానికి గురయ్యే అవకాశం

మిగతా 3 లో..

# అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

పదిలక్షల పరిహారం కూడా ఎల్లించాలని ఆదేశం

ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు



బెంగళూరు,ఆగస్ట్2(సాక్ష్యం): ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచా రానికి పాల్పడిన కేసులో మాజీప్రధాని దేవేగౌడ మనవడు, హాసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు–రూ. 10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి

మిగతా 2 లో..

## మోడీ స్వదేశీ వస్తు నినాదం

ఇతర దేశాలపై ఆధారపకుండా సాగాలి

ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో సంచలన వ్యాఖ్యలు

వారణాసి,ఆగస్ట్2(సాక్ష్యం): భారత్ కూడా అతి త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక

మిగతా 2 లో..

# కాళేశ్వరం కేసులో కేసీఆర్ పక్కా దోషి

- కమిషన్ విచారణలో అదే తేలింది
- సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా
- అందుకు మూల్యం చెల్లించక తప్పదు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



సంగారెడ్డి, ఆగస్ట్2(సాక్ష్యం): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృధా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు.

మిగతా 3 లో..

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ

- చెరువులు, కుంటల పరిరక్షణపై చర్చించిన కమిషన్
- రైతు కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో సమావేశం ఏర్పాటు
- సమావేశానికి హాజరుకావాలని మంత్రిని కోరిన కమిషన్
- సమగ్ర పాలసీతోనే చెరువులు, కుంటల అభివృద్ధి: ఉత్తమ్

హైదరాబాద్,ఆగస్ట్2(సాక్ష్యం): రాష్ట్ర సచివాలయంలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ–అయ్యింది. ఈ భేటీ–లో కమిషన్ చైర్మన్

మిగతా 2 లో..

# రిజిస్ట్రేషన్ శాఖలో మరో అడుగు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ

- కార్పొరేట్ స్థాయిలో శాశ్వత భవనాలు
- నాలుగు జిల్లాల్లో 9 ఇంటిగ్రేటెడ్ భవనాలు
- గచ్చిబౌలిలో భవన శంకుస్థాపనకు ఏర్పాట్లు
- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ఆగస్ట్2(సాక్ష్యం): ఇప్పటికే స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మరో అడుగు ముందుకేసింది. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ఒకే చోట సేవలను అందించడానికి వీలుగా సబ్–రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీ కరించడంతో పాటు– కార్పోరేట్ స్థాయిలో

మిగతా 3 లో..



## సంపాదకీయం

### ఎదురుదాడితో.. అక్రమాలను దాచలేము !

ఎదురుదాడి రాజకీయాల్లో ఇప్పుడు బిఆర్ఎస్, ఎపిలో వైకాపాలు ఆరితేరాయి. చేసిన తప్పులు, అప్పుల గురించి ఎవ్వరూ చర్చించుకోవద్దన్న పాలసీతో వీరు ఎదుటివారిపై బురదజల్లాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఇద్దరూ ఒకే గూటి పక్షులుగా ఉన్నారు. ఎపిలో అప్పులు చేసి, బటన్ నొక్కుళ్లతో రాష్ట్రాన్ని దివాళా తీయించి, సొంత ఖజానా నింపుకున్న ఘనుడు జగన్. తెలంగాణలో కూడా కుటుంబం గుప్పిట్లో అధికారం పెట్టుకుని రాష్ట్రాన్ని దివాళా తీయించిన ఘనత కెసిఆర్ కుటుంబానిది. అంతేగాకుండా లెక్కకు మిక్కిలి అప్పులు చేసి ఇప్పుడేమో....మాకా సంగతే తెలియదన్న రీతిలో పోజులు పెడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావుల విమర్శలు చూస్తుంటే సిగ్గేస్తోంది. జాలి కలుగుతోంది. ఎందుకంటే చేసిన తప్పులన్నీ చేసి, మళ్లీ తమదే అధికారం కనుక ఇవేవీ బయటపడవన్న ధీమాతో ఉండిపోయారు. కానీ ప్రభుత్వం మారడంతో అప్పులు, తప్పులు బయటకు తన్నుకు వస్తున్నాయి. వీటిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకో అంశంపై విమర్శలు చేస్తున్నారు. గురుకులాలు, హాస్టళ్లు, రైతులు, బనకచర్ల, విద్యుత్ పంపిణీ తదితర అంశాలపై వీరు చేస్తున్న విమర్శలు అన్నీ ఇన్నీ కావు. నిజంగానే పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఇవన్నీ బాగావుంటే, బాగుచేసివుంటే ఇప్పుడే పాపం ఎందుకు బద్దయలయ్యిందన్నది ప్రజలు ఆలోచించాలి. అన్నింటికి మించి కాళేశ్వరంలో లక్షకోట్లు తగలేశారు. వారికి రావాల్సిన ముడుపులు రావడంతో ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. అందుకే ఇవన్నీ ప్రజలు చర్చించుకోవద్దన్న భావనలో రోజూ బనకచర్లను ముందుకేసి విమర్శలు చేస్తున్నారు. సిఎం ప్రజల్లోకి రావడమెందుకు, ఆయన ప్రజలను కలవాల్సిన పనేముందని వాదించిన కెటిఆర్ ఇప్పుడు పనిచేసే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాడు. నవ్విపోదురు నాకేంటి అన్న చందంగా కెటిఆర్,హరీష్ రావుల విమర్శలకు హద్దూపద్దూ లేకుండా పోతోంది. అలాగే జగన్ తీరు కూడా అలాగే ఉంది. వీరు దోచుకోవడం అన్న స్కూళ్లో శిక్షణ పొంది వచ్చినవారు. ఇక కాళేశ్వరం నివేదిక చూస్తే ఆశ్చర్యం కలగమానదు. కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, వైఫల్యాల్లో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర కీలకమని జస్టిస్ పినాకిచంద్ర ఘోష్ కమిషన్ తేల్చింది. ఈ విషయంలో ఆయన పాత్ర విస్మరించలేనిదని స్పష్టం చేసింది. ఆయనతోపాటు ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. అప్పటి సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఈఎన్‌సీలుగా పనిచేసినవారు, మరికొందరు అధికారులను కూడా వైఫల్యాలకు బాధ్యులుగా పేర్కొంటూ నివేదిక రూపొందించింది. బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదమే తీసుకోలేదని తెలిపింది. బ్యారేజీలపై ముందుగానే నిర్ణయం తీసుకొని.. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదన్న సీడబ్ల్యూసీ నివేదికను కేవలం సాకుగా చూపించారని వెల్లడించింది. పైగా బ్యారేజీల నిర్మాణానికి ముందు భూ భౌతిక పరీక్షలను శాస్త్రీయ ప్రమాణాలతో జరపలేదని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన కమిషన్ గురువారం ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా.. దానిని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించేందుకు మంత్రివర్గం ఆమోదం తీసుకోలేదని, మంత్రివర్గ ఉపసంఘం వేసినా.. దీనికి, ఆ బ్యారేజీలకు సంబంధమే లేదని పీసీ ఘోష్ కమిషన్ తేల్చిందని తెలుస్తోంది. వీటి గురించి కెటిఆర్ మాట్లాడరు. హరీష్ రావు మాట్లాడరు. నోరుంది కదాని తప్పుడు మాటలతో మభ్య పెట్టే ప్రయత్నాల్లో ఈ ఇద్దరూ ఆరితేరారు. అయితే మంత్రివర్గ ఆమోదంతోనే బ్యారేజీలు నిర్మించినట్లు కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు టి.హరీశ్‌రావు, ఈటల రాజేందర్ చెప్పడం ఇంకా మోసం చేయడం తప్ప మరోటి కాదు. ఒక ఉద్యమ పార్టీగా ప్రజల ఆకాంక్షలకు న్యాయం చేయకుండా వారి నమ్మకాన్ని దెబ్బతీసింది. ఒక కుటుంబానికి వ్యాపార సామ్రాజ్యంగా మారిందనడానికి కాళేశ్వరం సహా అనేక ఉదాహరణలు ఉన్నాయి. గొర్రెల పంపిణీలో వేయికోట్ల మోసం అంటే ఎంత దారుణమో గుర్తించాలి. ఒక ఉద్యమ పార్టీ ఎంతగా అహంకారంగా ప్రవర్తించిందో చూసాం. ప్రజలు ఎలా మోసపోయారో చూసాం. ఇందుకు కాళేశ్వరం, గొర్రెలు, చేపలు, రైతుబంధు వంటి అన్ని పథకాలు చూడవచ్చు. సిఎం రిలీఫ్ ఫండ్ పేరుతోనూ మోసాలు సాగించారు. ఇప్పుడు బీఆర్ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక అనవసరంగా గట్టిగా రంకెలు వేస్తోంది. ఒక్కో అవినీతి బయటపడ్డా కొద్దీ జీర్ణించుకోలేక పోతున్నది. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి కుటుంబం, ప్రతి యువకుడి ఆశయాల మీద చేసిన మోసపూరి రాజకీయం బహుశా చరిత్రలో ఎవరూ చేసివుండరు. ఒక నాయకుడు తప్పు చేస్తే దాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం మీడియా బాధ్యత. కానీ ఇక్కడ పార్టీతో పాటు,ఓ కుటుంబం మోసం చేసింది. అయినా పదేళ్లుగా మీడియా ఈ విషయం ప్రసారం చేయలేదు. దాన్ని ఇప్పుడైనా ప్రశ్నించాలి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చూసిన ఘనులు బిఆర్ఎస్ నేతలు. ప్రజాస్వామ్యంలో అది క్షమించదగినది కాదు. అసలు బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని అమ్ముకోవడమెలాగో నేర్చింది. ఇన్న తప్పులకు కారణమైన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేస్తున్న విమర్శలు...దగుల్బాజీ రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. నిరాశా నిస్పృహల్లో ఉంటూ ప్రస్తుత పరిస్థితిని చూసి తట్టుకోలేని మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అందుకే అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారు. రాజకీయాల్లో నీతిగా మాట్లాడటం బిఆర్ఎస్, వైకాపా నాయకులకు రాదు. వీరు పాలనార్హత లేనివారు. ప్రజల తీర్పును గౌరవించలేక, దాన్ని హేళన చేయడమంటే అది ప్రజల ను నిందించడమే అవుతుంది. జగన్, కెటిఆర్‌లు ఇది గమనించాలి. ప్రజలను అవమానిస్తున్న ఈ నేతలను ప్రజలు దూరంగా పెట్టాలి. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణకు సాధ్యమైనంత మోసం చేయమెలా అన్న రీతిలో పాలన సాగింది. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష మేరకు అసలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రాలేకపోయింది.రైతులు అప్పుల్లోనే ఉన్నారు, యువత నిరుద్యోగంలో ఉన్నారు. రుణమాఫీ రాయితీల పేరుతో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారు. పేపర్ లీకులు, గ్రూప్ పరీక్షల వాయిదాలు, పోలీస్ పరీక్షల గందరగోళం ఇవన్నీ యువత భవిష్యత్తును నాశనం చేశాయి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అప్పు రూ. 6.5 లక్షల కోట్లకు చేరింది. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ఇవన్నీ పేరుకి ప్రాజెక్టులు. కానీ అన్నీ అవినీతి పథకాలే. జేబులు నింపే పథకాలే. గ్రామాల్లోకి తాగునీరు, విద్య, ఆరోగ్య పరిరక్షణకు తీసుకున్నచర్యలు లేవు. ఇవన్నీ కూడా ఇక్కడ బిఆర్ఎస్‌కు ఎపిలో వైకాపాకు వర్తిస్తాయి.

# ప్రపంచంతో పోటీపడుదాం

మొదటిపేజీ తరువాయి..

క్రీడల్లో వెనకబడి ఉండడం బాగాలేదన్నారు. భారత్‌కు బలమైన క్రీడా వేదిక కావాలని.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ ఎడిషన్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని.. యువతకు దశ దిశా లేకపోవడం బాధాకరమని అన్నారు. వ్యసనాల రూపంలో మనవైపు వేగంగా ప్రమాదం దూసుకొస్తుందని అన్నారు. ఓ విధానం లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని.. అందుకే నూతన క్రీడావిధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు. క్రీడల్లో రాజకీయ జోక్యం ఉండకూడదని భావిస్తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 పై స్పోర్ట్స్ చాప్టర్ పెడతామని అన్నారు. 1956లో ఫుట్ బాల్ టీంలో మనవాళ్ళు 9 మంది ఉండేవారని.. క్రీడల్లో హైదరాబాద్ కు మంచి పేరు ఉండేదని అన్నారు. జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించినవారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లోనూ రాణిస్తే ఉద్యోగం ఇస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా నైపుణ్యానికి కొదవ లేదని అన్నారు. ఇప్పుడు స్టేడియంలు ఫంక్షన్ హాల్స్ గా మారాయని అన్నారు. ఒలంపిక్స్ లో ఒక్క గోల్డ్ మెడల్ కూడా రాకపోవడం సిగ్గు అనిపిస్తోందని అన్నారు. మనకంటే చాలా చిన్న దేశాలు క్రీడల్లో రాణిస్తున్నాయని అన్నారు. ఇటీ-వల సౌత్ కొరియాను సందర్శించామని.. అక్కడ స్పోర్ట్స్ వర్సిటీలో చదివినోళ్లే గోల్డ్ మెడల్స్ కొట్టారని అన్నారు. చైతన్యానికి పోరాటానికి మారుపేరైన తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాటం చేసిన యువత నేడు దశ దిశా లేకుండా.. ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపోవడం వల్ల వ్యసనాల వైపు వేగంగా ప్రయాణిస్తున్నారని అన్నారు. పోరాట స్ఫూర్తి, చైతన్యం ఉన్న ఈ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, దేశానికి గొప్ప పేరు తేవాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రానికి క్రీడావిధానం ఉండాలని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యం తగ్గించాలని, క్రీడాకారుల స్ఫూర్తిని పెంచాలని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్ షిప్ తో నూతన క్రీడా విధానాన్ని తీసుకొస్తున్నామని అన్నారు.

## దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

మొదటిపేజీ తరువాయి..


తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్య్రం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్రమార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్య్రం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ-1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతున్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయినప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోదీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోదీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

# బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామా



మొదటిపేజీ తరువాయి..

ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి



ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. దిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు-ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్ మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్ట బద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమిషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్ట బద్ధంగా 9వ షెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు
ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు,
బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతామని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల్లో బిసిలను ఎందుకు విమర్శించారని మండిపడ్డారు. అవకాశం ఉన్నచోట ఇవ్వకుండా కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందన్నారు. దీనిని బిసిలు నమ్మరని అన్నారు.

# అత్యారం కేసులో రేవణ్ణకు జీవిత ఖైదు

మొదటిపేజీ తరువాయి..

రూ. 7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది. అత్యాచారం కేసులో శనివారం కోర్టు ఆయనకు ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది. అత్యాచారం, లైంగిక వేధింపులు, సాక్ష్యాలను నాశనం చేయడం, అత్యాచారానికి సంబంధించిన వీడియోలను సర్కులేట్ చేయడం వంటి ఆరోపణలపై దోషిగా తేలడంతో రేవణ్ణకు జీవిత ఖైదుతోపాటు- కోర్టు రూ. 10 లక్షల జరిమానా కూడా విధించింది. లైంగిక వేధింపులు, అత్యాచారం సమయంలో వీడియోలను రికార్డ్ చేశాడని.. ఎవరికైనా చెబితే ఆ వీడియోలను విడుదల చేస్తానని బెదిరించాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.

## 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

మొదటిపేజీ తరువాయి..

ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు- శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. ఫోన్ ట్యాంపింగ్, డ్రగ్స్, టాలీవుడ్ హీరోయిన్ సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. కేటీఆర్‌పై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో కొండా సురేఖపై ఆగస్టు 21లోగా క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలని స్పష్టం చేసింది. కేటీఆర్‌పైన మంత్రి నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ కేటీఆర్ తరఫున న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్స్‌ను పరిశీలించిన తర్వాత ఆదేశాలు జారీ చేసింది.నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్లు నాంపల్లి కోర్టు గుర్తించింది.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో రైతు కమిషన్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి వున్నారు. ఇప్పటి వరకు రైతు కమిషన్ చేసిన కార్యక్రమాలను వివరించడంతో పాటు- రాష్ట్రంలో చెరువులు, కుంటల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై మంత్రికి కమిషన్ సూచనలు చేసింది. మైనర్ ఇరిగేషన్ కింద ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణకు వెంటనే నీటి నిర్వహణ కమిటీ-లను ఏర్పాటు- చేయాలనీ చెప్పింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో కూడా నీటి సంఘాలు వున్న అంశాన్ని గుర్తుచేసింది. గ్రామీణ స్థాయిలో రైతులు సంఘటితమై చెరువులను కాపాడుకునే వారని, ఐతే గత పదేండ్ల కాలంలో రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు అన్యాక్రాంతమయ్యాయని వివరించింది. కొన్ని చోట్ల కబ్జాదారులు ఆక్రమించి లే ఔట్లు- వేయడం, వాటర్ బాడీస్ కు వచ్చే క్యాచ్ మెంట్ ఏరియాల్లో భారీగా కాల్వలు దెబ్బతినడం, మాయమవడం జరిగాయని వివరించింది. ఐతే ప్రధానంగా చెరువులు కుచించుకపోవడం, గ్రౌండ్ వాటర్ లెవల్స్ పడిపోవడం జరిగిందని వివరించింది. రాష్ట్రంలో చెరువులు కాపాడుకుపడానికి సమగ్రమైన పాలసీ ఉండాలని రైతు కమిషన్ తెలిపింది. ఆ పాలసీని కమిషన్ తయారు చేయనున్నట్లు- వివరించింది. నిపుణులతో పాలసీ కి సంబంధించి ప్రసెంటేషన్ మీటింగ్ త్వరలో కమిషన్ ఏర్పాటు- చేయనున్నట్లు-.. ఆ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకావాలని కమిషన్ కోరింది. కమిషన్ ఆహ్వానం కు మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించినట్లు- కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మోడీ స్వదేశీ వస్తు నినాదం

మొదటిపేజీ తరువాయి..

శక్తిగా మారనుందని ప్రధాని మోడీ మరోమారు ఉద్ఘాటించారు. అందువల్ల ఇప్పుడు మన ఆర్థిక ప్రయోజనాలపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందని మోదీ తెలిపారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. 'డెడ్ ఎకానమీ' అంటూ ఆయన చేసిన విమర్శలపై భారత ప్రధాని నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వారణాసిలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితిన నెలకొంది. అన్ని దేశాలు తమ తమ సొంత ప్రయోజనాలపైనే ఎక్కువగా దృష్టిపెడుతున్నాయి. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది.

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్‌ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ- సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడకూడదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలాలు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకోవచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరాడేందుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.



# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

మొదటిపేజీ తరువాయి..

ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు. ఓ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు. ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు- గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిందని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లాడితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు.

# పార్లమెంట్ సాక్షిగా యూరియాపై తప్పుడు లెక్కలు

మొదటిపేజీ తరువాయి..

ఉందని మంత్రిగారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యూరియా పరిస్థితులపై కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్ గారికి కేంద్ర రసాయనాలు మరియు ఎరువుల విభాగం రాష్ట్రానికి కేటాయించిన ఎరువుల లేఖను జతపరిచి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఖరీఫ్ 2025 కోసం రాష్ట్రానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందని, కేటాయించిన దానిలో కూడా నెలవారి సరఫరా చేయాల్సిన దానికంటే తక్కువగా సరఫరా చేయడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని లేఖలో పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు కేటాయింపుల ప్రకారం 6.60 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా, కేంద్రం 4.36 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, దీంతో రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. యూరియా కొరతపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాగారికి లేఖలు కూడా రాయడం జరిగిందని లేఖలో పేర్కొన్నారు. పార్లమెంట్ లాంటి వేదికలలో కూడా తప్పుడు లెక్కలు సమర్పించడం రాష్ట్రాల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని, జులై మాసం వరకు కేటాయింపుల ప్రకారం సరఫరా కాని 2.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కలుపుకొని, ఆగస్టు నెలకు కేటాయించిన యూరియాను త్వరగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు లేఖలో కోరారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

## తన ఓటు గల్లంతయ్యిందన్న తేజస్వీ

పాట్నా,ఆగస్ట్2(సాక్ష్యం): బిహార్ శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడు తున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ స్పందిస్తూ.. ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఈపీఐసీ నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కన్పించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్ లెవల్ అధికారి నావద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదని తేజస్వీ వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే, తేజస్వీయాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది.

## కాళేశ్వరం కేసులో కేసీఆర్

# పక్కా దోషి

మొదటిపేజీ తరువాయి..



ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామాన్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్‌ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో

# మరో అడుగు



మొదటిపేజీ తరువాయి..

అత్యాధునిక సౌకర్యాలతో కార్యాలయాలను నిర్మించాలని నిర్ణయించింది. దీనిపై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు అసౌకర్యం కలగకుండా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అంతిమంగా ప్రజల సంతృప్తే ప్రధానమనే అంశాన్ని దృష్టిలో పెట్టు-కొని పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో నాలుగు లేదా ఐదు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టు-కొని ఒకే చోట ఇంటిగ్రే-టె-డ్ కార్యాలయాన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను రెండు చోట్ల, రంగారెడ్డి జిల్లాలో 14కు గాను మూడు చోట్ల , మేడ్చల్ జిల్లాలో 12కు గాను మూడు చోట్ల, సంగారెడ్డి , పఠాన్‌చెరువు కలిపి ఒకటి మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలను నిర్మించాలని నిర్ణయించినట్లు- వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని ఇందుకు అవసరమైన భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటగా హైదరాబాద్‌లోని గండిపేట, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, బాలానగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను, గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ ఇంటిగ్రే-టె-డ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటు-ందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి ఈ బిల్డింగ్ నమూనాకు తుది రూపునిస్తామని, వీలైనంత త్వరితగతిన ఈ భవనానికి శంకుస్థాపన చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా 46,85,838 మంది రైతులకు లబ్ధి

ఒంగోలు,ఆగస్ట్2(సాక్ష్యం): అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరిందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం- రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని అన్నారు. పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్‌ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7వేలు జమచేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు- ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు-



ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు- ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీ-డీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టు-కుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజారిటీ-తో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా, ఇచ్చినమాట నిలబెట్టు-కోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు- వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీ-న్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీ-న్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని అన్నారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. నేను డ్రిప్ ఇరిగేషన్ కింద రైతులకు 90 శాతం సబ్సిడీ ఇస్తే గత ప్రభుత్వం రద్దు చేసింది. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని ఎస్సీ, ఎస్టీలకు 100 శాతానికి, రాయలసీమ-ప్రకాశం జిల్లాల్లో 90 శాతానికి, కోస్తాలో 70 శాతానికి పెంచాం అని చంద్రబాబు అన్నారు. గతేడాది 1,17,880 హెక్టార్లకు డ్రిప్ విస్తరించాం. దీని వల్ల 1.11 లక్షల మంది రైతులు లబ్ధి పొందారు. డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీనే దేశంలో నెంబర్ వన్ గా ఉంది. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. మత్స్య కార సేవలో సాయాన్ని రూ.10,000 నుంచి రూ.20,000కు పెంచాం. దీని వల్ల 1,29,178 మత్స్య కార కుటు-ంబాలు రూ.259 కోట్లు- అందించాం. 26 వేల మంది రైతులకు 50 శాతం రాయితీపై రూ.61 కోట్లతో వ్యవసాయ పనిముట్లు- ఇచ్చాం. సాగుకోసం 875 కిసాన్ డ్రోన్లు త్వరలో సేవలు అందించనున్నాయి. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టు-కున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో , నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్ట పోకుండా చూశాం. ఇందుకోసం రూ.273 కోట్లు- మంజూరు చేశాం. మామిడి రైతులకు కేజీకి రూ.4 చొప్పున అదనంగా ఇచ్చాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. 50,922 మంది రైతులకు రూ.172 కోట్లు- చెల్లించాం. రైతుల పట్ల కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఇది. 2,358 మెట్రిక్ టన్నుల కోకో కొనుగోళ్లకు కేజీకి రూ.50 చొప్పున రూ.12 కోట్లు- చెల్లించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టుబాటు- ధర కల్పించాం. మార్కెట్ ఇంటర్ వెన్షన్ కింద మిర్చి క్వింటాకు రూ.11,781 చొప్పున గిట్టు-బాటు- ధర కల్పించాం.రూ.8,282 కోట్లతో ఖరీఫ్‌లో 6 లక్షల మంది రైతుల నుంచి 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, రబీలో రూ.4,575 కోట్లతో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2 లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం అని బాబు వివరించారు. సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు- ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి
1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు- ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు- మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మతులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్ కి ఫేజ్ వన్ పూర్తిచేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నం

## ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్‌లు తేవడమే మా లక్ష్యం
## గడ్కరీ చొరవతో పోలవరానికి నిధులు
## గడ్కరీ చేపట్టిన అనేక ప్రాజెక్టులు పూర్తి: ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

అమరావతి,ఆగస్ట్2(సాక్ష్యం): అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఏపీలో నదులు, కాలువలు పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్‌లు తేవడమే మా లక్ష్యం అని అన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవ వల్ల దేశవ్యాప్తంగా రోజుకు 37 కి.మీ పొడవైన హైవే నిర్మాణం జరుగుతోందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు నితిన్ గడ్కరీ, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి గడ్కరీ అని అన్నారు. ఆయన హయాంలో అనేక జాతీయ రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. తొలి పీపీపీ మోడల్ రోడ్డును ముంబయి-పుణె మధ్య నిర్మించినట్లు- గుర్తు చేశారు. తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి గడ్కరీ. పోలవరానికి ఆయన ఇచ్చిన అండదండలు ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. . గడ్కరీకి అంకితభావం, చిత్తశుద్ధి ఎక్కువ. ప్రజా చైతన్యం




విషయంలోనూ చొరవ చూపే వ్యక్తి. పొలంలోనే గ్రీన్ హైడ్రోజన్ తయారు చేయాలని చెబుతుంటారు. ఆయన హయాంలోనే సాగర్ మాలా, భారత్ మాలా వచ్చాయి. ప్రపంచంలోనే మెరుగైన రోడ్ల వ్యవస్థ మనదే అవుతుంది. రాష్ట్రానికి మరో 20 పోర్టులు రాబోతున్నాయి. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో పోర్టులు నిర్మిస్తాం. మన రాష్ట్రంలో డ్రై పోర్టులు మరిన్ని వస్తాయి. అమరావతిలో 189 కి.మీ ఓఆర్ఆర్ నిర్మించమని అడిగాను. విశాఖ, విజయవాడకు మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలి. వీటి ద్వారా 4 కోట్ల మంది ప్రయాణికులకు లబ్ధి జరుగుతుందని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నమని చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పోలవరానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అండదండలు ఎప్పటికీ మరిచిపోలేమని నొక్కిచెప్పారు. గడ్కరీ అంకితభావం, చిత్తశుద్ధి చాలా గొప్పవని కొనియాడారు. గడ్కరీ హయాంలో అనేక హైవేలు పూర్తయ్యాయని ప్రశంసించారు. అసాధ్యమనుకున్న ప్రాజెక్టులనూ గడ్కరీ పూర్తిచేశారని గుర్తుచేశారు. అపారమైన నీటివనరులు ఏపీ సొంతమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్స్ తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. అమరావతి, హైదరాబాద్, చెన్నై,బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలని సూచించారు. బుల్లెట్ రైళ్ల ద్వారా నాలుగు కోట్లమంది ప్రయాణికులకు లబ్ధి కలుగుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అమరావతిలో 189 కిలోమీటర్ల పొడవైన ఓఆర్ఆర్ అడిగామని తెలిపారు. ఏపీ అడిగిన ప్రాజెక్టులపై గడ్కరీ సానుకూలంగా స్పందించారని.. హైవేల పక్కన పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో డ్రైవర్లు లేని వాహనాలు వస్తాయని వెల్లడించారు. అంతర్గత జలరవాణా మార్గాల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టామని చెప్పారు. ఏపీకి మరిన్ని డ్రై పోర్టులు రాబోతున్నాయని ప్రకటించారు. బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# తేజ ఫార్మసీ కళాశాలలో ఘనంగా సిగ్నేచర్ డే

కోదాడ ఆగస్టు 2 (సాక్ష్యం )

కోదాడ లోని తేజ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ 4 వ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు పూర్తి చేసుకొని శనివారం సిగ్నేచర్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల చైర్మన్ పందిరి



నాగిరెడ్డి ,సీఈఓ ఎస్ఎస్ రావు లు మాట్లాడుతూ విద్యార్థులు నాలుగు సంవత్సరాలు ఫార్మసీ విద్యను పూర్తిచేసుకుని బయటికి వెళుతున్నందుకు వారిని అభినందించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలోకి వెళుతున్నందున, వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని తల్లిదండ్రులకు ,కళాశాలకు, మంచి పేరు తేవాలని జీవితంలో క్రమశిక్షణ, కృషి పట్టుదల మాత్రమే అనుకున్న ఆశయాలను సాధించేందుకు మార్గాలని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాళ్ళు కవిత ,సాహితీ, సల్మా ,అంజుమ్. వీరకుమారి ,నిఖత్, అమ్రిన్, అరుణ, సిబ్బంది ప్రవీణ ,జి నాగేశ్వరరావు ,బి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఈ నెల 5 లోగా ప్రీ స్కూల్ టీచర్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలి

**లక్ష్య ఎడ్యుకేషన్ అకాడమీ కో ఆర్డినేటర్ అనంతుల సతీష్**

కోదాడ ఆగస్టు 2 (సాక్ష్యం):



ప్రభుత్వ ఒకేషనల్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రీస్కూల్ టీచర్ ట్రైనింగ్ ,యోగ ,ల్యాండ్ సర్వేయర్ ,ఎలక్ట్రిషన్ కోర్సులకు ఆకరీ గడువు ఆగస్టు 05వరకు ఉన్నదని కోదాడ లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ శనివారం పేర్కొన్నారు కోర్సులు ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేయబడునని పేర్కొన్నారు మరిన్ని వివరాలకు నయనగర్ బ్రిలియంట్ స్కూల్ పక్కన లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ 9542107771. 7981528312 ను సంప్రదించాలని కోరారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం సంఘటితంగా పోరాడాలి

**తెలంగాణ జన సమితి రౌండ్ టేబుల్ సమావేశంలో హనుమంతరావు పిలుపు**

హైదరాబాద్, ఆగస్టు 02(సాక్ష్యం)::

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకై బీసీలందరూ సంఘటితంగా పోరాటం చేయడమే ఏకైక మార్గమని మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు అన్నారు. తెలంగాణ జన సమితి



ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న డిమాండ్ నెరవేరే అవకాశం ఇప్పుడు దగ్గర్లో ఉందని, కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దీనిని అడ్డుకుంటోందని ఆరోపించారు. బీసీలకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరూ ఏకమై, ఒకే నినాదంతో ముందుకు రావాలని సూచించారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ఎల్. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ అయిన కేంద్రమంత్రి బండి సంజయ్ 'తొండి సంజయ్'లా మాట్లాడుతున్నాడని తీవ్ర విమర్శలు చేశారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, బీజేపీ పార్టీ అగ్రవర్ణాల పార్టీ అని ఆరోపించారు. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాస్ సురేష్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దు తు ఇవ్వకుండా మోసం చేస్తున్నది పార్లమెంట్ సమావేశం లో బిల్లు ను ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు టీజెస్ పార్టీ ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో తీర్మానం ప్రవేశ పెట్టారు ప్రస్తుత పార్లమెంట్ సమావేశం లలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను ప్రవేశ పెట్టి చట్టం చేసి తమిళ్ నాడు తరహా లో రాజ్యాంగం లో 9%ష్ట్ర% షెడ్యూల్ చేర్చి బీసీ లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఈ సమావేశం లో తీర్మానం చేశారు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. గౌడ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ అంబాల నారాయణ గౌడ్, బీసీ సంఘాల నేతలు గణేష్ చారి, లక్ష్మణ్ యాదవ్, బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు సాంబశివ గౌడ్ మద్దెల సంతోష్ ముదిరాజ్ శివ ముదిరాజ్, జర్జీ రెడ్డి పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు %ూ% నాగేశ్వర్ రావ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్ తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్, ధర్మార్జున్, బైరి రమేష్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య, బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్, రైతు విభాగం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధార సత్యం, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జావేద్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మన స్నేహంపై మన వైబ్రేషన్ల ప్రభావం: గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్

సాక్ష్యం న్యూస్, హైదరాబాద్:

మంచివాడు, చెడ్డవాడు అని మనుషులను విభజించకూడదు. ఒక విషయాన్ని గుర్తుంచుకోండి –మీ సమయం మంచిదైతే, మీ శత్రువు కూడా మీకు సహాయం చేయగలడు. మీ సమయం చెడుగా ఉంటే, మీ అత్యుత్తమ మిత్రుడు కూడా శత్రువులా ప్రవర్తించగలడు. అందుకే సంస్కృతంలో "కాలాయ తస్మై నమః" అంటారు. మన అనుభవాలను కాలం అలా ప్రభావితం చేస్తుంది. కాలం మన ఆలోచనని, ప్రవర్తనను మారుస్తుంది. ఒకసారి మిమ్మల్ని మీరు గమనించుకోండి. ఐదు సంవత్సరాల క్రితం మీరు ఎలా ఉండేవారో ఇప్పుడు అలా లేరు. మనం ఇతరుల మాటలు, చర్యలకు బాగా ప్రాధాన్యత ఇస్తే, మన ఆనందాన్ని కోల్పోతాము. ఎందుకంటే ఇవన్నీ క్షణంలో మారిపోవచ్చు. ఒక్కోసారి వ్యక్తులు మనస్ఫూర్తిగా కొన్ని మాటలు అనరు. ఉదాహరణకు ఒక తల్లి కోపం వచ్చినప్పుడు బిడ్డను ఫో అంటుంది. ఆ బిడ్డ నిజంగా ఇల్లు విడిచిపోతే తల్లి పరిస్థితి ఏమౌతుందో ఊహించుకోండి! వ్యక్తులను స్నేహితులు లేదా శత్రువులుగా ముద్ర వేయడం కంటే, సానుకూల వైబ్రేషన్లను పెంపొందించుకోవడం తెలివైన పని. మీ స్వభావాన్ని స్నేహపూర్వకంగా మార్చుకోండి. మీరు ఎల్లప్పుడూ చిరాకుపడే వ్యక్తితో కలిసి పనిచేయాలనుకుంటున్నారా? లేదా ఎల్లప్పుడూ అహంకారంగా లేదా చెడ్డగా ఉండే వ్యక్తితో ఉండాలనుకుంటున్నారా? ఇప్పుడు మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి మీలో ఈ లక్షణాలను ఉన్నాయా? మీరు చిరాకుపడతారా? మీరు అహంకారంగా ఉన్నారా? మీరు ఇతరుల పట్ల అసహనంగా ఉన్నారా? ఇతరులు ఏమి చేస్తున్నారో లేదా ఏమి చెబుతున్నారో గమనించటం కంటే మనల్ని మనం గమనించుకోవటం మంచిది. మనం మన మాటల ద్వారా కంటే మన వైబ్రేషన్ల ద్వారానే చాలా ఎక్కువ వ్యక్తం చేస్తాం. నేను ఇక్కడ కూర్చుని రెండు గంటలు ప్రేమ గురించి ఉపన్యాసం ఇవ్వగలను. నేను శాంతి గురించి గట్టిగా చెప్పగలను. నేను ప్పేదానికన్నా నా వ్యక్తిత్వమే మీపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. ప్రేమ గురించి రెండు గంటలు మాట్లాడినదానికన్నా, మీరు మీ కుక్కపిల్లతో గడిపే ముప్పై సెకన్ల సమయం ఎంతో అపురూపంగా అనిపిస్తుంది. మీ పెంపుడు జంతువు



పరిగెత్తుకుంటూ మీ దగ్గరకు వచ్చినప్పుడు, మీకు తక్షణమే దాని ప్రేమ తెలుస్తుంది. చిన్నపిల్లలవైపు చూసినప్పుడు వారి ప్రేమ వెంటనే హృదయాన్ని తాకుతుంది. అలాంటి భావాలను మాటల్లో వ్యక్తపరచలేము. వాటి అనుభూతి మాత్రమే మనకు తెలుస్తుంది. అందుకే మన ఉనికి, మన వైబ్రేషన్లు మన మాటలకన్నా ఎంతో ప్రభావితమైనవి. నిజమైన సంభాషణ వైబ్రేషన్ల ద్వారా జరుగుతుంది. మనం మన ఆలోచనలను మరియు భావాలను మాటల ద్వారా కాకుండా మన ఉనికి ద్వారా ఎక్కువగా వ్యక్తపరుస్తాము. అయినప్పటికీ ఎవరో చెప్పిన మాటలను పట్టుకుని మనం చాలా స్నేహాలను పాడు చేసుకుంటాము. ఇలా మీ జీవితంలో కూడా జరిగిందా? జీవితాన్ని విశాల దృక్పథంతో చూడండి. ఒక సంఘటనకు అతీతంగా జ్ఞానం ఉంటుంది,
ఒక వస్తువుకు అతీతంగా అనంతం ఉంటుంది, మరియు ఒక వ్యక్తికి అతీతంగా ప్రేమ ఉంటుంది. పదాలకు అతీతంగా ఏమి ఉందో మనం చూడం. పదాలపైనే ఆధారపడే స్నేహం ఎప్పట్టికి గాఢంగా ఉండదు. మన వైబ్రేషన్లని ఎలా మెరుగుపరచుకోవాలో మనకు ఎవరు నేర్పించలేదు. ఇటువంటి విషయాలలో ఆధ్యాత్మికత కీలక పాత్ర పోషిస్తుంది. ధ్యానం, సేవ, ప్రాణాయామం వంటి ఆధ్యాత్మిక అభ్యాసాలు– మీ వైబ్రేషన్లని మరింత సానుకూలంగా మారుస్తాయిబీ ద్వేషం నుండి ప్రేమకు, నిరాశ నుండి ఆత్మవిశ్వాశం మరియు ఆశ వైపుకు మిమ్మల్ని నడిపిస్తాయి. మీ వైబ్రేషన్లు సానుకూలంగా ఉన్నప్పుడు, స్నేహం అప్రయత్నంగా వికసిస్తుంది.

# భారతీయ రైల్వే పీఆర్ చరిత్రలో ఓ కొత్త అధ్యాయం

**కోటాలో ఘనంగా దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా రైల్వే పబ్లిక్ రిలేషన్స్ తొలి సెమినార్**

**ముఖ్య అతిథిగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా**

**"రైల్వే పీఆర్ కాడర్ సమస్యలను రైల్వే మంత్రితో చర్చిస్తాను": ఓం బిర్లా**

కోటా, ఆగస్టు 2(సాక్ష్యం):

భారతీయ రైల్వే చరిత్రలో తొలిసారిగా, రైల్వే పబ్లిక్ రిలేషన్స్ విభాగాధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రైల్వే పబ్లిక్ రిలేషన్స్ సెమినార్ శనివారం కోటాలోని మేనాల్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ముఖ్య అతిథిగా హాజరై, రైల్వే పీఆర్ కాడర్ పోషిస్తున్న కీలక పాత్రను అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ ఓం బిర్లాను పుష్పగుచ్ఛంతో ఆహ్వానించిన అనంతరం, డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎమ్) శ్రీ అనిల్ కాల్రా, ఇతర ముఖ్య అతిథుల సమక్షంలో దీపప్రజ్వలన చేశారు. స్వాగత ప్రసంగంలో డీఆర్ఎమ్ శ్రీ కాల్రా, రైల్వే పీఆర్ విభాగం అందిస్తున్న విలువైన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా పీఆర్ సిబ్బంది బహుముఖ పాత్ర, విభాగం బాధ్యతలను ప్రతిబింబించే ప్రత్యేక డాక్యుమెంటరీను ప్రదర్శించారు. సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ కమల్ జోషి, పీఆర్ కాడర్ పనితీరు, నిర్మాణం,



సవాళ్లపై సవివరంగా ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ శ్రీ ఓం బిర్లా మాట్లాడుతూ %–% "రైల్వే పీఆర్ విభాగం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య నమ్మకానికి వారధి. ఈ కాడర్ బలపడితే రైల్వే ప్రతిష్ఠ, పారదర్శకత మరింత పెరుగుతాయి" అని పేర్కొన్నారు. పీఆర్ సిబ్బంది సమస్యలను తగిన స్థాయిలో ప్రస్తావించి, పరిష్కారం కోసం రైల్వే మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథికి జ్ఞాపికను అందజేసి, కృతజ్ఞతా సభ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో దేశం నలుమూలల నుండి వచ్చిన సీనియర్ పీఆర్ అధికారులు, పబ్లిసిటీ ఇన్స్పెక్టర్లు తమ అనుభవాలు, ఆచరణాత్మక సూచనలు పంచుకున్నారు. ఈ చర్చలు విభాగ భవిష్యత్ దిశానిర్దేశానికి, పనితీరులో



నాణ్యత పెంపుకు, కాడర్ పునర్వ్యవస్థీకరణకు పునాది వేశాయి. ఈ మహాసభ పీఆర్ కాడర్ ఐక్యతను, సామూహిక స్ఫూర్తిని ప్రతిబింబించడమే కాకుండా, విధాన నిర్ణేతల దృష్టికి విభాగ సమస్యలను తీసుకువెళ్లే శక్తివంతమైన వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి డీఆర్ఎమ్ కోటా శ్రీ అనిల్ కాల్రా, అదనపు డీఆర్ఎమ్ శ్రీ లలిత్ కుమార్ ధురంధర్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ సౌరభ్ జైన్, డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీ కిషోర్ పటేల్, ప్రతిపక్ష నేత శ్రీ లవ్ శర్మతో పాటు రైల్వే వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రముఖులు పాల్గొన్నారు.



## కలశలింగం విశ్వవిద్యాలయంలో 38వ స్నాతకోత్సవం

3552 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

38వ స్నాతకోత్సవ వేడుక శ్రీవిల్లిపుత్తూరులోని కలశలింగం విశ్వవిద్యాలయంలో జరిగింది. ఛాన్సలర్ డాక్టర్ కె. శ్రీధరన్ అధ్యక్షత వహించారు. ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎస్. అరివాజాగి శ్రీధరన్, వైస్-డాక్టర్ ఎస్. శశి ఆనంద్, వైస్-ప్రెసిడెంట్ ఎస్. అర్జున్ కలశలింగం, వైస్-ఛాన్సలర్ ఎస్. నారాయణన్, రిజిస్ట్రార్ డాక్టర్ వి. వాసుదేవన్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. వార్షిక నివేదికలో, వైస్-ఛాన్సలర్ గత సంవత్సరం విశ్వవిద్యాలయం పొందిన ఉన్నత ర్యాంకులు, విద్యార్థుల విజయాలు మరియు ప్రొఫెసర్ల పరిశోధన అభివృద్ధిని వివరించారు. ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, హార్టికల్చర్, వ్యవసాయం, అనుబంధ ఆరోగ్య శాస్త్రాలు, కళలు మరియు సైన్స్ విభాగాలలో 3048 అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, 470 పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**10 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం**

**ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి: కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

కోదాడ ఆగస్టు 2 (సాక్ష్యం):

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే 3కోట్ల 66 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రం అందుబాటులోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డాక్టర్ ముగ్గురు స్టాప్ నర్సులతో కలిపి జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టుకతో బరువు తక్కువ ఉన్న పిల్లలందరికీ రిహాబిటేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. ముత్యాలమ్మ దేవాలయంలో నిర్వహించిన






పూజల్లో పాల్గొని మాట్లాడారు. కోదాడ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి,వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహా, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, డాక్టర్ బ్రహ్మం, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలి: జ్యోత్స్న

చిట్యాల ఆగస్టు 02 (సాక్ష్యం ):

మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని సిడిఎంఎ జేడి డైరెక్టర్ జ్యోత్స్న అన్నారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాలను పర్యవేక్షించడానికి చిట్యాల మున్సిపల్ కార్యాలయాన్ని సి డి ఎం ఎ జాయింట్ డైరెక్టర్ జ్యోత్స్న ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలు పరుస్తున్న విధానాన్ని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనుని



అడిగి తెలుసుకున్నారు పురపాలక పరిధిలోని కంపోస్ట్ యార్డ్, నర్సరీ, డీసిల్టేషన్, అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న ట్యాంకుల నిర్మాణాన్ని పర్యవేక్షించారు.
అనంతరం పురపాలక పరిధిలోని కుంట సమీపంలో చెట్లు నాటారు. ఆమె వెంట మేనేజర్ ఫాతిమా, మున్సిపల్ ఏఈ గౌతమ్ రాజ్, ఆర్ఐ సుమన్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

# శ్రీకాకుళంలో ఆగస్టు 2న సరికొత్త సొగసులతో సర్వాంగ సుందరంగా స్వాగతం పలికిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ షోరూమ్

దక్షిణాది రాష్ట్రాల సంప్రదాయాలతో, ఆధునిక జీవనశ్కెలిని కలబోసి కుటుంబంలోని అన్ని తరాల అభిరుచులనూ మేళవించిన, సరికొత్త వస్త్ర జగత్తు %-% సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 2025



ఆగస్టు 2న శ్రీకాకుళం, జిటి రోడ్‌లో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుని నూతన వస్త్ర వైవిధ్యంతో అలరించింది. ఆహూతుల కరతాళధ్వనుల మధ్య ప్రముఖ సినీతార నిధి అగర్వాల్ (హరిహర వీరమల్లు ఫేమ్) గారు ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో పవిత్ర శ్రావణమాస కొనుగోళ్లకు పెద్దఎత్తున వచ్చిన సంప్రదాయ మరియు ఫ్యాషన్ ప్రియులందరికీ గుర్తుండిపోయేలా షాపింగ్‌మాల్ నిర్వాహకులు కన్నులవిండ్కెన ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి, ప్రతిష్టాత్మకమైన %-% సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ బ్రాండ్ స్థాయిని రెట్టింపు చేశారు. ముఖ్యంగా పవిత్ర శ్రావణమాసంలో తెలుగువారి ముంగిళ్ళలో జరిగే వరలక్ష్మీ పూజలు, వివాహాది కుటుంబ వేడుకలను దృష్టిలో ఉంచుకుని అన్ని తరాలను, తరగతులను అలరించే లక్షలాది వైవిధ్యభరిత వస్త్రశ్రేణి ఇక్కడ అందుబాటులో



ఉండటం విశేషం. ఈ శుభసందర్భంగా, స్థానికులకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ సంస్థ డ్కెరెక్టర్లు శ్రీ సురేశ్ సీర్ణ, శ్రీ అభినయ్, శ్రీ రాకేశ్, శ్రీ కేశవ్ గార్లు స్వాగతం పలికారు. అదే సమయంలో శ్రీకాకుళం పరిసర ప్రాంత వస్త్రప్రియుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని విశేష సేవలు అందిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ వారి అంకితభావాన్ని ప్రశంసిస్తున్న కొనుగోలుదారులందరికీ సంస్థ డ్కెరెక్టర్లు తమ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. సంస్థ డ్కెరెక్టర్ శ్రీ సురేశ్ శీర్ణ మాట్లాడుతూ%-% "శ్రీకాకుళంలో మా సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ షోరూమ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం, దీనికి శ్రావణమాసం తోడుకావటం మాకెంతో ఆనందదాయకం. శ్రీకాకుళవాసులు కోరుకునే నాణ్యతకు, నవ్యత్వానికీ పెద్దపీట వేసి, వారి అభిరుచులను ప్రతిబింబించే వస్త్రశ్రేణిని, షాపింగ్ అనుభూతిని ఒకేచోటకు తీసుకురావటం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాం" అన్నారు. సంస్థ మరో డ్కెరెక్టర్ శ్రీ అభినయ్ మాట్లాడుతూ- "రాబోయే పండుగలు%-%వివాహాది శుభకార్యాలకు, భారతీయ సంప్రదాయ కలెక్షన్లకు తమ షోరూమ్ విశేషమైన కేంద్రంగా, ఆకర్షణీయ షాపింగ్ గమ్యస్థానంగా కొనుగోలుదారులు తప్పక అభిమానిస్తారని" అన్నారు. స్థానిక వస్త్రాభిమానులను స్వాగతిస్తూ మరో డ్కెరెక్టర్ శ్రీ రాకేశ్ , "శ్రీకాకుళంలోనే అతిపెద్ద షోరూమైన మన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో అన్నిరకాల వస్త్రాలు- ధరలోనూ, నాణ్యతలోనూ వస్త్రప్రియుల అభిరుచులకు అనుగుణంగా, వారిని అలరించడంలో తమద్కెన ప్రత్యేకతను కలిగి ఉన్నాయి.

ముఖ్యంగా అన్నిరకాల ఆదాయవర్గాల వారికీ అందుబాటులో ఉండటం వీటి ప్రత్యేకత" అన్నారు. సంస్థకు చెందిన ఇంకో డ్కెరెక్టర్ శ్రీ కేశవ్ మాట్లాడుతూ, "వైవిధ్యభరితమైన వస్త్రాలతో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ షోరూమ్‌ను సుసంపన్నం చేయటం మాకు గర్వకారణం, ఆనందకరం. స్థానిక కొనుగోలుదారుల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం సంతోషదాయకం. వారు కోరుకునే ప్రతి వెరైటీని అందించేందుకు మేము ఆసక్తితో ఎదురు చూస్తున్నాం" అన్నారు. ఈ పెళ్లిసీజన్‌లో మీరు అద్భుతంగా కనిపించేందుకు అత్యుత్తమ కలెక్షన్లను మేము సిద్ధం చేశాం. ముఖ్యంగా పెళ్ళికుమార్తెల కోసం మా వద్ద ఉన్న ప్రత్యేక మగ్గాలపై చేసిన పట్టుచీరల కళాత్మకతను చూడాల్సిందే. జీవితంలో గుర్తుండిపోయే మధురక్షణాల కోసం వాటిని మీరు సరసమైన ధరలకు సొంతం చేసుకుంటారు. అలాగే పెళ్లికుమారుల కోసం మావద్దనున్న ఎత్నిక్‌వేర్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అలాగే పెళ్లికి వచ్చే అతిథుల కోసం విస్తృత శ్రేణి కలెక్షన్లతో పాటు పెట్టుబడి చీరలు మా ప్రత్యేకత. మరి ఆలస్యం దేనికి? వెంటనే మా వద్దకు విచ్చేయండి. మనోహరమైన దుస్తుల్లో మంగళవాద్యాల నేపథ్యాన్ని సుసంపన్నం చేసుకోండి. శ్రీకాకుళం, జిటి రోడ్‌లో అందంగా ముస్తాబ్కె, అనేక ప్రత్యేకతలు కలిగిన ఈ షోరూమ్‌ను సందర్శించిన ప్రతి ఒక్కరూ- సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ తమ శాఖలను విస్తరించటంతో బాటుగా రీట్కెల్ రంగంలో ధర, నాణ్యతలకు సంబంధించి సరికొత్త, సమున్నత ప్రమాణాలను సైతం పెంపొందిస్తూ, నేతృత్వ లక్షణాలతో అగ్రగామిగా నిలుస్తోందనీ, రాబోయే పండుగలు%-%వివాహాది శుభాకార్యాలకు వస్త్రాభిమానులకు ఇది వినూత్న గమ్యం కాగలదని ప్రశంసించారు.



# పుష్కలంగా నీరున్నా..నిర్వహణ లేదు

## అందుకే రాష్ట్రాలమధ్య జల వివాదాలు
## ఏటా వృథాగా పోతున్న వేల టీఎంసీల గోదావరి నీరు
## షిప్పింగ్, పోర్టులు, రోడ్లతోనే దేశం వేగంగా అభివృద్ధి
## రూ.5,233 కోట్ల రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
## మంగళగిరి వేదికగా పలు కార్యక్రమాలకు గడ్కరీ శ్రీకారం

అమరావతి,ఆగస్ట్2(సాక్ష్యం): మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అందుకే రాష్ట్రాలమధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం అని గడ్కరీ అన్నారు.

ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. దేశ ప్రగతిలో నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ప్రముఖ పాత్ర పోషిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. తొలుత సభకు వచ్చిన అందరికీ తెలుగులో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నమస్కారం చెప్పారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. షిప్పింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారని అన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్‌ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయన్నారు. భవిష్యత్‌లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్‌జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలని అన్నారు ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్‌పుర్, జబల్‌పుర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం అన్నారు. అమెరికాలో ఉన్న రోడ్ల వల్లనే అమెరికా రిచ్ అయిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు వెళ్తోందన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న



నేత.. ఎప్పటికీ ఆదర్శంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో షిప్పింగ్ వల్ల ఎంతో అభివృద్ధి చెందుతోంది.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏపీని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళు_న్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. చంద్రబాబు తను సీఎంగా దేశానికి విజన్ చూపారని.. భవిష్యత్తు పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. నాలెడ్జిని వెల్త్ గా మార్చేదే విజన్ అని.. చంద్రబాబు డెవలెప్మెంట్ విజన్ పట్ల ఆయనను అభినందించాల న్నారు. నేను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద రూ. 9వేల కోట్లు బడ్జెట్ ఉంటే రూ.12 లక్షల కోట్లు- పనులు చేశామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పోర్టు ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని.. దీంతో బస్సు, రైలు కన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే చైనాలో 8 శాతం అమెరికాలో 12 శాతం ఉందన్నారు. మనం 9 శాతం లాజిస్టిక్ కాస్టుకు వస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు. దేశం రోడ్డు నెట్వర్క్ విషయంలో ఏపీలో ఎంతో వర్కు చేశామన్నారు. ఏపీలో లక్ష కోట్ల పనులు చేశాం.. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారవుతాయన్నారు. పోలవరానికి హెలికాప్టర్ లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుందని చూశాం. అమెరికా సాటిలైట్ తో ఏఐ వాడి మా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాం. దేశ ఆర్థికవృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోంది. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు ఇచ్చారు.. నేను ఇంజినీర్‌ని కాదు. గోదావరి నుంచి కావేరి వరకూ నీటిని ఉపయోగించుకోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది.. నీటి వినియోగం సరిగా లేదు. నా వద్ద ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది.. వెబ్ సైట్లో వాటి వివరాలను ఉంచుతాం. ఏపీలో కూడా యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువే. యాక్సిడెంట్ విషయంలో చాలా ముందు ఉంది. ప్రతి జిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని నితిన్ గడ్కరి వ్యాఖ్యానించారు.

**శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.


Canara Bank
A Government of India Undertaking
ఏఆర్ఎం బ్రాంచ్-II, 2వ అంతస్తు, సర్కిల్ ఆఫీస్, స్పెన్సర్ టవర్స్, నం.86, ఎం జి రోడ్, బెంగళూరు-560001
టెలిఫోన్ నంబర్లు 080-25310181, ఇ-మెయిల్- cb6298@canarabank.com

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) క్రింద)**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు**

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతల నుండి బకాయిలను రాబట్టుకొనేందుకు **కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్ II , బెంగళూరు** వారికి తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన, అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా", "ఏదయితో ఉందో అది"** ప్రాతిపదికన 26.08.2025న అమ్మడం జరుగుతుంది. రిజర్వు ధర మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ క్రింద పేర్కొనడం జరిగింది.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు/ స్థిర/ చరాస్తుల వివరాలు | అమ్మకపు నోటీసు ప్రకారం మొత్తం బకాయిలు | ఆస్తి యొక్క వివరణ మరియు పూర్తి వివరాలు | వేలం తేదీ & సమయం | రిజర్వ్ ధర & ఇఎండి | బిడ్ పెంపుదల విలువ |
|---|---|---|---|---|---|---|
| 1. | **(1) MNR ఇంజనీరింగ్ & ప్రాజెక్ట్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ ఎం పవన్ కుమార్ @ పవన్ కుమార్ రెడ్డి, నం.540, 17వ క్రాస్ 17వ మెయిన్, 4వ సెక్టార్ HSR లేఅవుట్, హెూసూర్ సర్జాపూర్ రోడ్, బెంగళూరు, కర్ణాటక -560102 **(2) శ్రీ పవన్ కుమార్ @ పవన్ కుమార్ రెడ్డి** (మేనేజింగ్ పార్ట్‌నర్), నం. 307/7 23వ క్రాస్, 6వ బ్లాక్, జయనగర్, బెంగళూరు, కర్ణాటక-560082. **ఇక్కడ కూడా : శ్రీ పవన్ కుమార్. ఎం @ పవన్ కుమార్ రెడ్డి** (మేనేజింగ్ పార్ట్‌నర్), నెం 301, జ్యోతి బ్లూమ్ అపార్ట్‌మెంట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలనీ, రోడ్ నెం 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034 **(3) శ్రీ నరేంద్ర** (భాగస్వామి), డోర్ నెం 7 0 -1 , యెలకపల్లి, రామసముద్రం, నరిగానిపల్లె, చెంబకూర్, ఆంధ్రప్రదేశ్-517417 **(4) శ్రీ ఆర్ శ్రీనివాసులు** (పార్ట్‌నర్) తండ్రి ఆర్ వెంకట్‌నారాయణ, నివాసం డి నం. 7-48, బొడ్డు రచన్న వీధి, వాంపల్లె కడప-516329 | రూ. 29,75,44,202.51 (రూపాయలు ఇరవై తొమ్మిది కోట్ల డెబ్బై ఐదు లక్షల నలభై నాలుగు వేల రెండు వందల రెండు మరియు యాభై ఒక పైసలు మాత్రమే) 31.07.2025 నాటికి | బెగుర్ హెూబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా మార్చబడిన నివాస స్థలాలు, పోస్టల్ చిరునామా: "విశ్వప్రియ గ్రీనరీస్" బ్లూ జయ్ నైన్ ఫోరం విల్లాస్ దగ్గర, బసాపుర మెయిన్ రోడ్, హెూసూర్ రోడ్ ఆఫ్, బేగుర్, బెంగళూరు 560068 వద్ద సైట్ నెం. 28, సర్వే నం. 113, వార్డ్ నెం. 192, ఖాతా నెం. 2311/600/28 వద్ద 3000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని యావదాస్తి సరిహద్దులు: ఉత్తరం: సైట్ నెం. 27, దక్షిణం: సైట్ నెం. 29, తూర్పు: రోడ్డు, పశ్చిమం: సైట్ నెం. 45 | 26.08.2025 మ॥ 01.00 నుండి మ॥ 03.00 గం॥ల వరకు | రిజర్వ్ ధర రూ.114.00 లక్షలు ఇఎండి రూ.11,40,000/- 25.08.2025న లేదా అంతకు ముందు | రూ.1,00,000/- |
| | | | బెగుర్ హెూబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా మార్చబడిన నివాస స్థలాలు, పోస్టల్ చిరునామా: "విశ్వప్రియ గ్రీనరీస్" బ్లూ జయ్ నైన్ ఫోరం విల్లాస్ దగ్గర, బసాపుర మెయిన్ రోడ్, హెూసూర్ రోడ్ ఆఫ్, బేగుర్, బెంగళూరు 560068 వద్ద సైట్ నెం. 45, సర్వే నం. 113, వార్డ్ నెం. 192, ఖాతా నెం. 2312/600/45 వద్ద 3000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని యావదాస్తి సరిహద్దులు: ఉత్తరం : సైట్ నెం.46, దక్షిణం : సైట్ నెం. 44, తూర్పు : సైట్ నెం.28, పశ్చిమం: రోడ్డు | | రిజర్వ్ ధర రూ. 114.00 లక్షలు ఇఎండి రూ.11,40,000/- 25.08.2025న లేదా అంతకు ముందు | |
| | | | బెగుర్ హెూబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా మార్చబడిన నివాస స్థలాలు, పోస్టల్ చిరునామా: "విశ్వప్రియ గ్రీనరీస్" బ్లూ జయ్ నైన్ ఫోరం విల్లాస్ దగ్గర, బసాపుర మెయిన్ రోడ్, హెూసూర్ రోడ్ ఆఫ్, బేగుర్, బెంగళూరు 560068 వద్ద సైట్ నం. 56 సర్వే నం. 113, వార్డ్ నెం. 192, ఖాతా నెం. 2313/212/56 వద్ద 3000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని యావదాస్తి సరిహద్దులు: ఉత్తరం : సైట్ నెం.55, దక్షిణం : సైట్ నెం.57, తూర్పు: రోడ్డు, పశ్చిమం: సైట్ నెం. 73 | | రిజర్వ్ ధర రూ. 114.00 లక్షలు ఇఎండి రూ.11,40,000/- 25.08.2025న లేదా అంతకు ముందు | |
| | | | బెగుర్ హెూబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా మార్చబడిన నివాస స్థలాలు, పోస్టల్ చిరునామా: "విశ్వప్రియ గ్రీనరీస్" బ్లూ జయ్ నైన్ ఫోరం విల్లాస్ దగ్గర, బసాపుర మెయిన్ రోడ్, హెూసూర్ రోడ్ ఆఫ్, బేగుర్, బెంగళూరు 560068 వద్ద సైట్ నం. 73 సర్వే నం. 113, వార్డ్ నం. 192, ఖాతా నం. 2307/599/73, 3000 చదరపు అడుగుల విస్తీర్ణంలోని యావదాస్తి, సరిహద్దులు: ఉత్తరం: సైట్ నం. 74, దక్షిణం: సైట్ నం. 72, తూర్పు: సైట్ నం. 56, పశ్చిమం: రోడ్డు. | | రిజర్వ్ ధర రూ. 114.00 లక్షలు ఇఎండి రూ.11,40,000/- 25.08.2025న లేదా అంతకు ముందు | |
| | | | బెగుర్ హెూబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా మార్చబడిన నివాస స్థలాలు, పోస్టల్ చిరునామా: "విశ్వప్రియ గ్రీనరీస్" బ్లూ జయ్ నైన్ ఫోరం విల్లాస్ దగ్గర, బసాపుర మెయిన్ రోడ్, హెూసూర్ ఆఫ్ రోడ్డు, బేగుర్, బెంగళూరు 560068 వద్ద సైట్ నం. 229 బి సర్వే నం. 113, వార్డ్ నం. 192, ఖాతా నం. 2309/599/229Bలోని 9000 చదరపు అడుగుల విస్తీర్ణం లోని యావదాస్తి, సరిహద్దులుగా ఉత్తరం: రోడ్డు & సైట్ నంబర్లు 219B & 229C, దక్షిణం: విత్రా సాంద్రా గ్రామం, బోర్డర్ ప్రైవేట్ ఆస్తి, తూర్పు: బసాపురా గ్రామంలోని సైట్ నంబర్లు 46 & 47లో భూమి, పశ్చిమం: సైట్ నంబర్లు 229A | | రిజర్వ్ ధర రూ.315.00 లక్షలు ఇఎండి రూ.31,50,000/- 25.08.2025న లేదా అంతకు ముందు | |
| | | | బేగూర్ హెూబ్లి, బెంగళూరు దక్షిణ తాలూకా మార్చబడిన నివాస స్థలాలు, పోస్టల్ చిరునామా: 'విశ్వప్రియ గ్రీనరీస్" బ్లూ జయ్ నైన్ ఫోరం విల్లాస్ దగ్గర, బసాపురా మెయిన్ రోడ్, హెూసూర్ రోడ్ ఆఫ్, బేగూర్, బెంగళూరు 560068 వద్ద సైట్ నం. 229C సర్వే నం. 113, వార్డ్ నం. 192, ఖాతా నం.2310/599/229Cలోని 4524 చదరపు అడుగుల విస్తీర్ణంలోని యావదాస్తి, సరిహద్దులుగా ఉత్తరం: రింగ్ రోడ్, దక్షిణం: సైట్ నం. 229B, తూర్పు : బసాపురా గ్రామంలోని సర్వే నం. 46&47లోని భూమి, పశ్చిమం: సైట్లు నెం. 219, 219A&219B. | | రిజర్వ్ ధర రూ.158.34 లక్షలు ఇఎండి రూ.15,83,400/- 25.08.2025న లేదా అంతకు ముందు | |

**ఇతర నిబంధనలు మరియు షరతులు :** ఎ. వేలం/బిడ్డింగ్ **https://baanknet.com/** ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా మాత్రమే జరుగుతుంది. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తున్నాము. **(బి).** అధీకృత అధికారితో ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చు. **(సి).** ఆస్తిని రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తారు మరియు పాల్గొనే బిడ్డర్లు వేలం ప్రక్రియలో తమ ఆఫర్‌ను మరింత మెరుగుపరచుకోవచ్చు. **(డి).** రిజర్వ్ ధరలో 10% EMD మొత్తాన్ని M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వాలెట్‌లో నేరుగా లేదా చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా జమ చేయవచ్చు. అందులో చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో RTGS/NEFT ద్వారా ఇఎండిని జమ చేయాలి. **(ఇ).** ఇఎండి మొత్తాన్ని చెల్లించిన తర్వాత, ఉద్దేశించిన బిడ్డర్లు కింది పత్రాలు/వివరాల కాపీని **25.08.2025న** లేదా అంతకు ముందు కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్ II బెంగళూరుకు సమర్పించాలి. i) ఇఎండిని **M/s. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET)** పోర్టల్ యొక్క ఇ-వాలెట్ లో జమ చేయాలి లేదా అందులోని చలాన్‌ను జనరేట్ చేయడం ద్వారా ఇఎండిని RTGS/NEFT ద్వారా చలాన్‌లో పేర్కొన్న విధంగా ఖాతా వివరాలలో జమ చేయాలి. ii) పాన్ కార్డ్, ID ప్రూఫ్ మరియు చిరునామా రుజువు యొక్క ఫోటోకాపీలు. అయితే, విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో 25% బ్యాలెన్స్ మొత్తాన్ని చెల్లించే సమయంలో ఈ పత్రాలను అసలు రూపంలో బ్యాంకుకు సమర్పించాలి. iii) బిడ్ ఫారమ్‌ను సమర్పించాలి. ఉద్దేశించిన బిడ్డర్లు **https://baanknet.com/** పోర్టల్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి మరియు వారి యూజర్ ID మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందాలి. కాబోయే బిడ్డర్ ఇ- వేలంపై ఆన్‌లైన్ శిక్షణను సర్వీస్ ప్రొవైడర్, **M/s. PSB Alliance (BAANKNET)** - e- మెయిల్: **support.BAANKNET@psballiance.com** నుండి పొందవచ్చు. విజయవంతం కాని బిడ్డర్ జమ చేసిన EMD వారికి తిరిగి చెల్లించబడుతుంది. EMDలో వడ్డీ ఏదీ ఉండదు. **(ఎఫ్)** పైన పేర్కొన్న విధంగా వేలం రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను **రూ. 1,00,000/-** గుణకారంలో మెరుగుపరచుకోవాలి. 'ఆన్‌లైన్' వేలం ముగిసిన తర్వాత అత్యధిక బిడ్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు. సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా ధృవీకరణకు లోబడి, విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది. **(జి)** విజయవంతమైన బిడ్డర్ తనని విజయవంతమైన బిడ్డర్ గా ప్రకటించిన వెంటనే అమ్మకపు ధరలో 25% (ఇప్పటికే చెల్లించిన ఈఎండీతో సహా) డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన మొత్తాన్ని సెక్యూర్డ్ క్రెడిటర్ అమ్మకపు ధరను చెల్లించని పక్షంలో, అతను చేసిన డిపాజిట్‌ను అధీకృత అధికారి ఎటువంటి నోటీసు లేకుండా జప్తు చేసుకుంటారు మరియు ఆస్తిని వెంటనే మళ్ళీ అమ్మకానికి ఉంచడం జరుగుతుంది. ఈ మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ARM II బ్రాంచ్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా జమ చేయాలి లేదా RTGS / NEFT / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ARM II బ్రాంచ్, A/c. నం. 209272434, IFSC కోడ్: CNRB0006298 క్రెడిట్ ఆఫ్ అకౌంట్‌కు జమ చేయాలి. **(హెచ్)** రూ.50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు) మరియు అంతకంటే ఎక్కువ అమ్మకపు ఆదాయం కోసం, విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ఆదాయంపై 1% లేదా వర్తించే విధంగా TDS తగ్గించుకోవాలి మరియు TDS సర్టిఫికేట్ యొక్క అసలు రసీదును బ్యాంకుకు సమర్పించాలి. **(ఐ)** రవాణా, స్టాంప్ డ్యూటీ/జిఎస్‌టి/రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన వాటికి సంబంధించిన అన్ని ఛార్జీలు. వర్తించే విధంగా విజయవంతమైన బిడ్డర్ మాత్రమే చెల్లించాలి. **(జె)** ఎటువంటి కారణం చూపకుండా ఇ-వేలం యొక్క నిబంధనలు మరియు షరతులను వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి లేదా మార్చడానికి అధీకృత అధికారికి హక్కు ఉంది. **(కె)** ఇంటర్నెట్ యాక్సెస్ లేని బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగి ఉంటే, వారు బెంగళూరులోని కెనరా బ్యాంక్ సర్కిల్ కార్యాలయం లేదా బెంగళూరులోని కెనరా బ్యాంక్ ARM II బ్రాంచ్‌ను సంప్రదించవచ్చు, వారు సౌకర్యాల కేంద్రంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తారు. **(ఎల్)** బిడ్డర్ టైటిల్, పరిధి, ప్రాంత బకాయిలు మొదలైన వాటికి సంబంధించి ఆస్తి పట్ల తగిన శ్రద్ధ మరియు భౌతిక ధృవీకరణ చేసుకోవాలి. బిడ్ సమర్పించిన తర్వాత ఎటువంటి క్లెయిమ్‌ను బ్యాంకు స్వీకరించదు.

**మరిన్ని వివరాల కోసం అధీకృత అధికారి, కెనరా బ్యాంక్, ARM బ్రాంచ్-II ని సంప్రదించండి- (9113092975, 8921102717, 9201460154, 9483544116, 8709675503 మరియు 080-25310181)**
**e-mail id - cb6298@canarabank.com** లేదా సర్వీస్ ప్రొవైడర్ **M/s. PSB Alliance (BAANKNET) - e-mail: support.BAANKNET@psballiance.com**

**ప్రత్యేక సూచన/జాగ్రత్త**

బిడ్డర్లు తమ స్వంత ప్రయోజనాల దృష్ట్యా చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్ చేయకూడదు. అటువంటి సందర్భాలలో బిడ్డర్ లేదా విక్రేత వైపు నుండి ఏవైనా లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) కెనరా బ్యాంక్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. అటువంటి అనిశ్చిత పరిస్థితిని నివారించడానికి, బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన ఏవైనా అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అభ్యర్థించారు, తద్వారా వారు అటువంటి పరిస్థితిని అధిగమించి వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

తేది: 02.08.2025
ప్రదేశం: బెంగళూరు

సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

## వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి వృద్ధులతో సంభాషించిన ఆయన, తరువాత తలసీమియా పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.ముందుగా ఎమ్మెల్యేకు రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి.



విజయచందర్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూలమొక్క అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ, 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచితంగా డాక్టర్ల సేవలు, చెస్, క్యారమ్ వంటి ఆటల సౌకర్యం అందిస్తామన్నారు. వృద్ధుల సమయం విలువైనదిగా గడిపే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 37 డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా హనుమకొండలో ఈ సెంటర్ ప్రారంభించుకోవడం గర్వకారణమని తెలిపారు. రెడ్ క్రాస్ రక్తదానం, ఇతర సేవలకు రాష్ట్రంలో తొలి స్థానంలో నిలుస్తున్న హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రెడ్ క్రాస్ సేవలకు మరింత తోడ్పాటు అందించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హనుమకొండ రెడ్ క్రాస్ సందర్శించేవిధంగా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు చేనేత కళాకారులు తయారు చేసిన టవెల్స్ తో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేకు పాలకవర్గం షీల్డ్ అందించి సత్కరించింది. ఈ కార్యక్రమంలో డా. పి. విజయచందర్ రెడ్డి (చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా. ఎం. శేషుమాధవ్, బిళ్ల రమణ రెడ్డి, మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ అధికారి జె. జయంతి, డిఆర్‌డిఓ పీ.డి. యం. శ్రీను, హనుమకొండ డి ఎం హెచ్ ఓ ఎ. అప్పయ్య, కే యు ఈ సిసభ్యులు కె. అనిత రెడ్డి, వృద్ధులు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్, స్టవ్ పోయి అందజేసిన సంఘ సేవకులు!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:
శివంపేట మండల కేంద్రంలోని దళిత నిరుపేద కుటుంబానికి చెందినపెద్ద కోళ్ల మైసమ్మ గ్యాస్ పొయ్యి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానికులు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికుల కోరిక మేరకు సొంత నిధుల నుండి గ్యాస్ సిలిండర్ , స్టవ్ ఫోయ్ ఆ కుటుంబానికి తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తాఅందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య ,తాజా మాజీ



వార్డ్ సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్ ,కొవ్వూరి వెంకటేష్, వంజరి కొండల్ ,పంబాల సంతోష్, కుంట రాజు ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, కమలయ్యగారి మల్లేష్ ,ముయ్యాడి అంజయ్య ఎర్రబోయిన బలరాం, దొడ్ల అశోక్ ,దర్జా కొండల్ ,సాకలి మల్లయ్య ,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్ , కమలయ్య గారి అర్జున్ బొడ్డు సురేష్ ,ముయడ్డి యాదగిరి, కుంటలింగం ,ఎర్ర పోచయ్య, చింతకింది పోచయ్య, పెద్దకొల్ల ప్రవీణ్ ,విక్రమ్ ప్రశాంత్ రాజు, కృష్ణ, కుమార్ ,నవీన ,కర్రే రాజు, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జంగా రాఘవ రెడ్డి దంపతుల పెళ్లి రోజు వేడుకలు

వరంగల్ ఆగష్టు 2 (సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా సుజాత రాఘవ రెడ్డి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా భద్రకాళి





అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి జంగా సుజాత రాఘవ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,మీ దాంపత్య జీవితం ఎందరికో ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి,అభిమానులకు పంచారు.పలువురు అభిమానులు జంగా దంపతులును శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# దత్తాత్రేయ దృష్టికి 'వన్నాల' చేనేత సమస్యలు

హైద్రాబాద్, అగస్టు 2(సాక్ష్యం న్యూస్ ):
జాతీయ చేనేత దినోత్సవం పది సంవత్సరాల వేడుకలు జరుపుకొనున్న నేపథ్యంలో చేనేత కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఆయన స్వగృహంలో ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు,గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత.పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడం బాబురావు,బీజేపీ రాష్ట్ర పద్మశాలి నాయకులు కర్నాటి ధనుంజయ లు ఆయన స్వగృహంలో శనివారం అందజేశారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ఆగస్టు 7న దేశవ్యాప్తంగా ప్రతి ఏట నిర్వహిస్తారు.భారత స్వాతంత్ర్యోద్యమములో ప్రధాన భూమిక పోషించి,స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత! గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు.అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేతరంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని పది సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ దృష్టికి వన్నాల శ్రీరాములు తీసుకెళ్ళారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సహకార సంఘాలకు,టెస్కోకు ఎన్నికలు నిర్వహించకుండా చేనేత కార్మికులను బజారు పడేశారని వన్నాల ఆరోపించారు.ప్రభుత్వ సంస్థలు సహకార సంఘాల నుండి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పరిగణనలోకి తీసుకోవడం లేదని మాజీ ఎమ్మెల్యే వన్నాల విమర్శించారు.చేనేత కార్మికులకు చేతినిండా పని లేక పోచంపల్లి, సిరిసిల్ల,నల్గొండ,మహబూబ్ నగర్ జిల్లాలలో గత పుష్కర కాలం నుండి 800 మంది చేనేత కార్మికులు ఆకలి చావులకు గురయ్యారని వన్నాల శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం ఊ ప్రస్తుతం ఇప్పటికైనా చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు ఎన్నికలు నిర్వహించి సంఘాలను



బలోపేతం చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలి వన్నాల డిమాండ్ చేశారు.అనేక వర్తమాన దేశాలు కేవలం కాటన్ వస్త్రాలను ఉపయోగిస్తున్న తరుణంలో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అనేక వేల మంది చేనేత కార్మికులకు పని కల్పించే కార్యక్రమాలను ప్రవేశపెట్టాలని వన్నాల శ్రీరాములు కోరారు.వ్యవసాయ రంగం తర్వాత ప్రసిద్ధి చెందిన చేనేత రంగ సమస్యలను పరిష్కరించడానికి బృహత్తర ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని తద్వారా చేనేత కార్మికుల ఆకలి చావులు,ఆత్మహత్యలు రూపుమాపుతాయని వన్నాల వివరించారు.
ఆరు గజాల చీరలను అగ్గిపెట్టెలో ఇమిడిపోయి విధంగా తయారు చేస్తున్న చేనేత కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించాలని వన్నాల డిమాండ్ చేశారు. వ్యక్తిగత,మాస్టర్ వీవర్స్, చేనేత సహకార సంఘాలు తదితర సంస్థలకు నూలు,సిల్కు,రంగులు,రసాయనాలు సబ్సిడీపై అందజేయాలని వన్నాల డిమాండ్ చేశారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టై అండ్ డై సిల్కు వస్త్రాలను తయారు చేస్తున్న పోచంపల్లి, నారాయణపేట,గద్వాల్ తదితర కేంద్రాలకు సరిపోయే సిల్కు డిపోలను బెంగుళూరు మాదిరిగా ఏర్పాటు చేయాలని వన్నాల సూచించారు.
తెలంగాణ చేనేత కార్మికులు దిగుమతి చేసుకుంటున్న సిల్కు నూలు రవాణా, తదితర సుంకాల భారాల నుండి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వన్నాల కోరారు.

## క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

వరంగల్, ఆగష్టు 2 (సాక్ష్యం న్యూస్ ):
ప్రజల ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను నిర్మించి



, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) నగర కమిటీ సమావేశం సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు తప్ప ప్రజా సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. ఈ క్రమంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో పాటు స్థానికంగా మౌలిక సదుపాయాలు లేక పేద మధ్యతరగతి ప్రజానీకం అనేక అవస్థలు పడుతున్నారన్నారు. జనాభాపరంగా విపరీతంగా వరంగల్ నగరం పెరుగుతున్న అందుకు అనుగుణంగా కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకుల వైఫల్యం స్పష్టంగా కనబడుతున్నదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమాలను నిర్మించి సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలన్నారు. ఈ క్రమంలో పార్టీ విస్తరణకు బలమైన నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ నగర కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని అన్ని డివిజన్ లో సమస్యలపై అధ్యయనం చేసి సమస్యల వారిగా పోరాటాలను రూపొందించుకోవాలన్నారు. అందులో భాగంగా పార్టీ ఏరియా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు, నగర సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాల నిర్మాణానికి ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాల రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ఎగ్గెని మల్లికార్జున్ ఐతం నాగేష్ మాలోత్ ప్రత్యూష తాటికాయల రత్నం గణిపాక ఓదేలు పరిమళ గోవర్ధన్ రాజు మహమ్మద్ మహబూబ్ పాషా రాయినేని ఐలయ్య నలివెల రవి మాధవి రామస్వామి దాసరపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

### బిజెపీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్

నర్సంపేట ఆగష్టు 2 (సాక్ష్యం న్యూస్ ):
నర్సంపేట పట్టణంలోని చిరు వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ డిమాండ్ చేశారు. ఈమేరకు బిజేపీ అద్వర్యంలో మున్సిపల్ అధికారులకు మెమోరండం అందజేశారు. ఈసందర్భంగా గూడూరు సందీప్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన, ఫుట్ పాత్ లపై పండ్ల మరియు కూరగాయలు అమ్ముకుంటూ జీవనం గడుపుతున్న చిరు వ్యాపారులకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలన్నారు. మున్సిపాలిటీ అధికారులు ఫుట్ పాత్ లపై తాత్కలిక షాపులను తొలగించడం వల్ల వారి జీవన మనుగడ కష్టంగా మారుతుందన్నారు. అట్టి షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడమే లేదా అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చడమైన లేదా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. కూరగాయల



వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్నీ కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్లింగ్ లో వారికి స్థలం కేటాయించి వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరారు. ఎలాంటి రాజకీయ ఒత్తులు లేకుండా మీరు కంకణ బద్దులై ఉన్నటువంటి ఈ కార్యక్రమాన్ని నర్సంపేట రూపురేకలు మరియు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా ఆధునికరంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ( టీజేయు)

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ (టీజేయు) జనగామ జిల్లా అధ్యక్షుడు భూస రమేష్. ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ కలెక్టర్ కు శాలువతో శనివారం రోజున సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్.వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్, కోశాధికారి నవీన్ చారి,సహాయ కార్యదర్శి అప్రోజు, కిషన్, మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## అరులైన వారికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి..?

### డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుంటే పోరాటాలే..?

నారాయణఖేడ్ ఆగష్టు 02( సాక్ష్యం న్యూస్ ):
అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి




జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని జూకల్ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించింది కానీ అర్హులకు ఇవ్వకుండా నిరుపయోకారంగా వదిలేసారని వాటిని ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు డబుల్ బెడ్ రూమ్ లు పూర్తయిన రెండు సంవత్సరాలు గడిచిన అర్హులకు ఇవ్వకపోవడంతో కూల్ పై స్థితికి చేరుతున్నాయని అలాగే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని అన్నారు.అలాగే పందులు కుక్కలు జంతువులు అందులో వెళ్లి స్తవరాలు చేసుకుంటున్నాయని ఇండ్లపైన చెట్లు మొలుస్తున్నాయని కిటికీ అద్దాలు పగిలిపోతున్నాయని వాటర్ ట్యాంకులు పైప్ లైన్లు ధ్వంసం అవుతున్న పరిస్థితి ఉంది కావున వెంటనే ప్రభుత్వం అధికారులు స్పందించి అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని లేని ఎడల ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు అతివేల మాణిక్యం ఎం నర్సింలు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్ నాయకులు అరుణ్ 'సంతోష్ కాన్సిరాం గణపతి అశోక్ పాండు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## మంత్రి కొండా సురేఖపై కేసు నమోదుకు నాంపల్లి కోర్టు ఆదేశం

వరంగల్ ఆగష్టు2 (సాక్ష్యం న్యూస్ ) :
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువునష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. ప్రాథమిక సాక్ష్యాలను పరిశీలించిన నేపథ్యంలో నిందితురాలు కొండా సురేఖపై 21 ఆగస్టు 2025 లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి నిందితురాలికి నోటీసు జారీ చేయాలన్న కోర్టు. కేటీఆర్ పైన కొండా సురేఖ నిరాధారమైన ఆరోపణలు చేశారన్న కేటీఆర్ న్యాయవాది వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఫిర్యాదుతోపాటు సాక్ష్యుల వాంగ్మూలాలు, డాక్యుమెంట్ల పరిశీలించిన తర్వాత, నిందితురాలు కొండా సురేఖపై ప్రాథమిక కేసు ఉన్నట్టుగా కోర్టు గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ తో పాటు సమంత విడాకుల వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావుపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి



కొండా సురేఖ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు పోలీసులను ఆదేశించింది. కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావాను బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఈ నెల 21 లోపు నిందితురాలికి నోటీసు జారీ చేయాలని ఆదేశించింది. కొండా సరేఖ తరుపు న్యాయవాది వ్యక్తం చేసిన అభ్యంతరాలను కోర్టు పట్టించుకోలేదు. కేటీఆర్ చేసిన ఫిర్యాదు ఊహాగానాల ఆధారంగా ఉందని, సరైన సమాచారం లేదని, ఫిర్యాదు చేసిన పోలీస్ స్టేషన్ పరిధి తదితర అంశాలపై వారు లేవనెత్తిన అంశాలను కోర్టు తోసిపుచ్చింది. కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారంగా ఉన్నాయని కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ పోగుల చేసిన వాదనతో ఏకీభవించిన కోర్టు, నిందితురాలిపై కేసు నమోదు చేయవచ్చని తేల్చిచెప్పింది.

## గంజాయి సాగు చేసేవారికి, రవాణా చేసే వారికి కంగ్టి ఎస్ఐ ఎస్ దుర్గరెడ్డి హెచ్చరిక



**నారాయణఖేడ్ ఆగష్టు 02( సాక్ష్యం న్యూస్ )** కంగ్టి మండల ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గంజాయి నీ సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరికైనా అమ్మిన లేదా ఎవరి దగ్గరైనా కొన్న కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతోంది అంతేకాకుండా ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత పథకాలు రద్దు చేయబడును మరియు రైతు బంధు, కరెంట్ కనెక్షన్, పంట బీమా లాంటి అన్ని గవర్నమెంట్ పథకాలు నిలిపివేయబడును మరియు వారి పై ప్రత్యేక నిఘా ఉంచబడును , ఎవరైనా పత్తి చేనులో గానీ , కంది చేను లో గానీ అంతర్ పంట గా గంజాయి సాగుచేసిన ఎవరికన్నా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాగలరని మరియు వారి వివరాలు కూడా గోప్యంగా ఉ ంచబడితాయని అని కంగ్టి ఎస్సై ఎస్. దుర్గారెడ్డి గారు ఇటీవల దేగుల్వాడి గ్రామంలో సందర్శించిన సందర్భంగా పైన తెలిపిన సమాచారన్ని సూచించడం జరిగింది.

## పేదింటిఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన ఆపద్బాంధవుడు

### – తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట్ మండల కేంద్రంలోని చండి గ్రామానికి చెందిన మియ్యడి నర్సిములు కూతురు మానస వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త సొంత నిధుల నుండి పుస్తె మట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ,చండి గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, రామస్వామి గౌడ్, సురేష్,శివంపేట వార్డ్ సభ్యులు కొవ్వూరి వెంకటేష్ ,వంజరి కొండల్, బసంపల్లి పోచ గౌడ్, పంబల సంతోష్, బిఆర్ఎస్ నాయకులు బసంపల్లి రామా గౌడ్, కమలయగారి మల్లేష్, ముయ్యడి అంజయ్య, ఉదండాపురం యాదయ్య గౌడ్ ,పంబాల భూమేష్, బసంపల్లి సుదర్శన్ గౌడ్ కొత్తపేట శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సురేష్ పంబాల సతీష్ పైనం సందీప్ ,పెద్దగోని ధను గౌడ్ చిన్న గొట్టిముక్కల పాపయ్య, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరు ఒకటే పాఠశాల.. ఒకటే తరగతి

### – ఒకటే ఆధార్ నెంబర్




**వరంగల్ ఆగష్టు2 (సాక్ష్యం న్యూస్ ) :** వారిద్దరూ ఒకే పాఠశాలలో చదువుతున్నారు. ఒకే తరగతి కూడా. ఇద్దరికీ ఒకటే ఆధార్ నెంబర్ ఉండటం వారి తల్లిదండ్రులను ఆందోళనకు గురయ్యారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గుండ్ల పహాడ్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వివరాల్లోకి వెళ్తే గుండ్ల పహాడ్ గ్రామానికి చెందిన మనోబోతుల సుమన్ తన కుమారుడైన ధనుష్ కోసం మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్నాడు. అతని పేరు పై 399671283843 నెంబర్ తో ఆధార్ కార్డు వచ్చింది. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అపార్ లో ప్రతి విద్యార్థికి చెందిన సమగ్ర వివరాలు పొందుపరచాల్సి ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అపార్ లో ధనుష్ వివరాలు నమోదు చేసే క్రమంలో టెక్నికల్ సమస్య ఎదురైంది. ఆధార్ నమోదు చేయడంతో ఆల్రెడీ వేరే అతని పేరుతో ఉ న్నట్లు చూపెట్టడంతో అవాక్కయ్యారు. అదే గ్రామానికి చెందిన కత్తెరపల్లి బాబు కుమారుడు శివకు అదే ఆధార్ నెంబర్ 399671283843 ఉ ండటంతో కంగుతిన్నారు. దేశంలోని ప్రతి వ్యక్తి ఐడెంటిటీ కోసం గుర్తించే కార్డుల్లో ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇద్దరికీ ఒకటే ఆధార్ నెంబర్ ఉ ండటంతో ఇరువురి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య తీర్చాలని కోరుతున్నారు.

## కొడకంచి బ్రదర్స్ ఆధ్వర్యంలో కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకార్థం మహా అన్నదాన కార్యక్రమం





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రావణమాసం పురస్కరించుకొని శివంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొడకంచి సత్య గౌడ్ గారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్ నరసింహులు గౌడ్ , గత ఐదు సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా శ్రావణమాసంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచన చాలా తక్కువ మందికి ఉంటుంది. కొడకంచి శ్రీనివాస్ గౌడ్ సోదరులు కలసి అన్నదానం చేయడం చాలా సంతోషించదగిన విషయం. వీరిని ఆంజనేయస్వామి భక్తులు అభినందిస్తూ వీరికి ఎల్లప్పుడూ సహకార ఆంజనేయస్వామి ఆశీర్వాదం ఉంటుందని ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయులు శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి దత్తు శర్మ, శివ ప్రసాద్ గౌడ్, సాయి మణికంఠ గౌడ్, ప్రదీప్ గౌడ్, మరియు సహకార ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చిట్యాలవాసి దశరథకు పీహెచ్‌డీ ప్రధానం చేసిన ఉస్మానియా యూనివర్సిటీ



**చిట్యాల ఆగస్ట్ 02(సాక్ష్యం)** చిట్యాల వాసి ఉంట్రాతి దశరథకు ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్ డి ప్రధానం చేసింది.నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఉంట్రాతి దశరథకు ఎంతో పుతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి ప్రొఫెసర్ జె. లక్ష్మన్ నాయక్ పర్యవేక్షణలో "ఇన్వెస్ట్ గేషన్ ఆన్ ఎర్త్ మెటల్ అయాన్స్ సబిస్టిట్యూషన్ ఎఫెక్ట్స్ ఆన్ ది స్ట్రక్చరల్, ఆర్టికల్, ఎలక్ట్రికల్, మాగ్నేటిక్ ఫోటోక్యాటలిటిక్ ఆక్టివిటి ప్రాపర్టీస్ ఆఫ్ జింక్-మెగ్నీషియమ్ స్పినల్ ఫెరైట్స్" అనే విషయం పై చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయము పిహెచ్ డి పట్టాను ప్రధానం చేసింది. నల్గొండ జిల్లాలో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన ఉంట్రాతి యాదమ్మ, ఎల్లయ్య దంపతుల పెద్దకుమారుడైన ఉ ంట్రాతి దశరథ ఎస్ఎస్ సి లో మండల ర్యాంక్ సాధించారు.డిగ్రీ మరియు పిజీ లలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డిస్టింక్షన్ ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ తల్లితండ్రుల ప్రోత్సాహం ఎనలేనిదనీ నాకు సహకారం అందించిన కుటుంబ సభ్యులకు,ప్రత్యేకంగా కళాశాల తను పనిచేస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డా.టి. పెద్దన్న కి, సహొద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. దశరథను కళాశాల సిబ్బంది,కుటుంబ సభ్యులు మిత్రులు పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చిట్యాల ఆగస్టు 02(సాక్ష్యం)** చిట్యాల మండలంలో పిట్టంపల్లి, బొంగోని చెరువు,ఏపూరు ఆరెగూడెం గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వారోత్సవాల సందర్భంగా వెలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉబ్బు నరసింహ పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలి మొదట వచ్చే ముర్రుపాలు బిడ్డకు అమృతం లాంటివి బిడ్డకు తల్లిపాలు దేవుడు ఇచ్చిన వరం లాంటిదని అన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలి అని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కరుణాకర్,ఉపాధ్యాయులు దయాకర్,జయంతి,అరుణ, సత్యపాల్ ఏఎన్ఎం బి పార్వతి,కే అండాలు,శాంతి, మల్లమ్మ,శ్రీలత,అంగన్వాడీ టీచర్లు నీల సైదమ్మ,యాదమ్మ, ధనలక్ష్మి, హంసమ్మ, నవనీత,కవిత,ఆశాలు స్వప్న, జ్యోతి,యాదమ్మ,బి వాణి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లో శ్రమదానం

**హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్,** క్యనూరు మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్పి రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు సీఐ సంపత్ కుమార్,ఎస్సై ఆంజనేయులు పర్యవేక్షణలో, సిబ్బంది శనివారం ఉదయం పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశుభ్రం చేశారు.ఇందులో భాగంగా పిచ్చి మొక్కలను , చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసి, ఎక్కడ కూడా నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేశారు .ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛ పోలీస్ స్టేషన్ గా చేయడం. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ కో- ఆప్షన్ సభ్యుని పరామర్శించిన ఎమ్మెల్యే సుమితా లక్ష్మారెడ్డి





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి లాయక్ ను గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకున్న లాయక్ ను తన స్వగృహంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని అన్నారు.కార్యకర్తలకు నాయకులకు సహాయ సహకారాలు ఉంటాయని ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదు అని అన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడూరు యాద గౌడ్, మరి మహేందర్ రెడ్డి ,సర్పంచులు ఏనుగు అశోక్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బాబురావు, దొంతి ఎంపీటీసీ కుమార్, హరి ప్రసాద్, నల్ల రాములు, కోదాస్ స్వామి , బిక్షపతి ,నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయిముద్దీ ,సత్యం గౌడ్ మహమ్మద్, శ్రీకాంత్ రెడ్డి ,లక్ష్మీ నరసయ్య ,అనిత ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరలు, టి షర్టు, నోట్ బుక్స్ పంపిణీ





**ఆగస్టు 02 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** లయన్స్ క్లబ్ పిడిజిఎన్ వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా తొర్రూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్ణం రామ నర్సయ్య సూచన మేరకు తొర్రూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ముదుపు రవీందర్ రెడ్డి, కోశాధికారి వజినేపల్లి శ్రీనివాస్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్ ల చేతుల మీదుగా దంతాలపల్లి మండలంలోని బొడ్లాడ గ్రామ పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు నోటు పుస్తకాలు,పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో హమాలీ కార్మికులకు టీ షర్టు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదువుకుంటే వారి భవిష్యత్తు ఎంతో ఉన్నతంగా ఉ ంటుందని అన్నారు. బొడ్లాడ గ్రామ ముద్దుబిడ్డ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నరసయ్య ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు,గ్రామ కారోబార్ కారెం సురేష్, కారెం వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో జనవికాస, బాలవికాస కేంద్రాలు

### – మెడికేర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం





**ఆగస్టు 02 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలం లోని రామవరం గ్రామంలో శనివారం రోజున జనవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మెడికేర్ హాస్పిటల్ తొర్రూర్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధులు కందునూరు సుకన్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించవలెనని మురికి గుంటలు,చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని ఏ మాత్రం అనారోగ్యం అనిపించినా వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి చూపించుకోవాలని సూచించారు. ఈ సంవత్సరంలో బాలవికాస ఆధ్వర్యంలో తెలంగాణలోని 14 సెంటర్లలో రెండు వందల హెల్త్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బాలవికాస వ్యవస్థాపకులు అయినటువంటి బాల తెరెస్సా జింగ్రాస్ నేతృత్వంలో అనాధ పిల్లలు వికాస పిల్లలు అనాధ వృద్ధులు చెట్ల పెంపకం పెరటి తోట పెంపకాలు హ్యాండీక్యాఫ్ట్ పిల్లలు వితంతు వివక్షత మహిళా సాధికారత మహాసభలు మహిళా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఆరోగ్యశిబిరంలో 80 మందికి బీపీ షుగర్ రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారని అన్నారు.అదేవిధంగా గ్రామ సెక్రటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ జనవికాస సేవలు అనిర్వచనీయమని ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం బాగుందని ఆరోగ్య శిబిరాల ద్వారా తెలియకుండానే వారు పరీక్షలు చేయించుకోవడం వలన బిపి షుగర్లు తెలుస్తున్నాయని అన్నారు,గ్రామస్తులు జనవికాసను అభినందించారు ప్రతి సంవత్సరం నిర్వహి స్తున్నటువంటి బాలవికాస యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ బృందం రాధాకృష్ణ మేనేజ్మెంట్ కిరణ్, రాము, శ్రీకాంత్ కారోబార్ పూర్ణచందర్ విలేజ్ లీడర్ జానకమ్మ లీడర్స్ మంజుల, మార్త నరసమ్మ, రజిత, మౌనిక, సుజాత, నీలమ్మ, యాకమ్మ, జనవికాస ప్రతినిధులు కందునూరు సుకన్య, మార్గం శోభారాణి, చిలకమారి యాకలక్ష్మి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదుకు తరలి వెళ్లిన ఓబీసీ మోర్చా నాయకులు



**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 02 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం నుండి భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు మండల స్వాములు (బొట్టు సోములు) ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం నుండి శనివారం హైదరాబాదులోని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నాకు మిర్యాలగూడ భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా నాయకులు హాజరయ్యారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షుడు మండల స్వాములు (బొట్టు సోములు) మాట్లాడుతూ. కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాకు మిర్యాలగూడ నుంచి నాయకులు తరలి వెళ్లారు బీసీ లను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్మోహన్ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మండల సోములు (బొట్టు సోములు) ఎం కృష్ణంరాజు యాదవ్ డి.రాజశేఖర్ దైద రవి బంటు శ్రీను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డ్ పాస్పోర్ట్ లాంటిది: షబ్బీర్ అలీ





**హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్** భిక్కనూరు మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలుపుతూ ఆసుపత్రికి వెళితే రేషన్ కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని, పిల్లల ఫీజులో రాయితీ కోసం రేషన్ కార్డు అడుగుతున్నారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి రేషన్ కార్డు అందివ్వడం అందులో భాగంగా ఈరోజు బిక్కనూరు మండలంలో 284 కొత్త రేషన్ కార్డు లు మంజూరు కాగా, 111 మందికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయం దిశగా నడపాలని కాంగ్రెస్ కార్యకర్తలకి దిశా నిర్దేశం చేశారు.అలాగే రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరఫున రేషన్ డీలర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.అందులో తమకు 5000 గౌరవ వేతనాన్ని చెల్లించాలని కోరారు . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీత దేవి ,మరియు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి , ఎడ్ల రాజిరెడ్డి ,ఇంద్రకరణ్ రెడ్డి, గాల్ రెడ్డి, దయాకర్, లింగారెడ్డి, బీసీ సంక్షేమ సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి , మరియు రేషన్ లబ్ధిదారులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సాక్ష్యం న్యూస్‌కు స్పందన!

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన అంగన్వాడీ పిల్లల తల్లిదండ్రులు!**




సాక్ష్యం న్యూస్,శివంపేట. శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో పరిసర ప్రాంతాలు పరిశుభ్రత లేదు అని శనివారం వచ్చిన సాక్ష్యం న్యూస్ కు స్పందించి. శివంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి అంగన్వాడి పరిసర ప్రాంతాలను పారిశుద్ధ్య కార్మికులచే పరిశుభ్రంగా చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు సాక్ష్యం న్యూస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


సాక్ష్యం

పరిసర ప్రాంతాలు పరిశుభ్రత లేని అంగన్వాడి సెంటర్లు

2025-08-02
https://epaper.sakshyam.com/

# ఇందిరమ్మ ఇళ్లకు అధిక ఖర్చు వద్దు

- లబ్ధిదారులు ఇచ్చే డబ్బులు సద్వినియోగం చేసుకోవాలి
- రామాయంపేట మండలం దంతపల్లిలో కలెక్టర్ సందర్శన
- అంగన్వాడి ప్రాథమిక పాఠశాలల తనిఖీలు
- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం అందిస్తున్న నిధులతో కట్టుకోవాలని పేద ప్రజలు అప్పులు చేసి ఎక్కువ ఖర్చులు చేసుకోదని మెదక్ జి ల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు ఆయన రామాయంపేట మండలంలోని దంతపల్లి గ్రామాన్ని ఆ కస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా ఆయన కిషన్ తండా దంతపల్లిలబ్ధిదారుల ఇల్లు పరివేక్షించి లబ్ధిదారులకు హితువు పలికారు దంతపల్లి అంగన్వాడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పాటలను చదివించి పరీక్షించారు ఈ కార్యక్రమంలో రామాయంపేట మండల ఎంపీడీవో షాజీలోద్దీన్ దంత పల్లి గ్రామ కార్యదర్శి మాధవి కిషన్ తండా గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లుపేట రోడ్డు మరమ్మతుల కోసం బీజేపీ నేతల విజ్ఞప్తి




హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్ మండలంలోని ప్రజల రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని టేక్మాల్ నుండి ఎల్లుపేట వరకు రహదారి మరమ్మతుల కోసం భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ఎంపీడీఓ రియాజుద్దీన్ కు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బేగరి శంకర్ మాట్లాడుతూ..ప్రతిరోజూ వందలాది ప్రజలు ప్రయాణించే ఈ రహదారి పూర్తిగా పాడైపోయింది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులను చేపట్టాలని అని అన్నారు. అదేవిధంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్ది రాములు మాట్లాడుతూ.. టేక్మాల్ నుండి ఎల్లుపేట దాదాపుగా 6 నుండి 7 కిలో మీటర్ ఉంటుంది కానీ రోడ్డు బాగు లేక వేరే రూట్లో 15 కిలో మీటర్ తిరిగి రావాల్సివస్తుంది, "ప్రజల నిత్య ప్రయాణ మార్గం కావడంతో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు.గిరిజన ప్రాంతాలను కలుపుతున్న ఈ మార్గాన్ని నిర్లక్ష్యం చేయడం శోచనీయమైన విషయం అని అన్నారు. ప్రజల అవసరాలే బీజేపీకి ప్రథమ ప్రాధాన్యం ఈ రహదారి సమస్య పరిష్కారం ర్తిచేసే వరకు మా పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు రెడ్యానాయక్, ఉపాధ్యక్షులు మోహన్,మండల ప్రధాన కార్యదర్శి చావన్ సేనాపతి, కార్యదర్శి దుర్గాప్రసాద్, సర్మన్ కుంటా తాండ బూత్ అధ్యక్షులు మారుతీ కుమార్, దన్నూరా బూత్ అధ్యక్షులు బాల్ రాజ్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు రాములు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర కలిగిన రామాలయంను ఎండోమెంట్ల కలపడం ఏంటి..?

– భక్తుల మనోభావాలు దెబ్బతీయద్దు – జీవోను వెంటనే రద్దు చేయాలి – మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి డిమాండ్







హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్ మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆరోపించారు.శనివారం జిల్లా కేంద్రం లోని 49 సంవత్సరాల నుండి ప్రత్యేక పూజలందుకుం టున్న రామాలయంను కక్ష పూరితంగా దేవాదాయ శాఖ గుట్టు చప్పుడు కాకుండా అధీనం లోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆలయం ముందు మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ తో కలిసి భైటాయించి నిరసన చేపట్టారు.దేవాదాయ శాఖ అధికారులు జారీ చేసిన జిఓ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏండ్ల చరిత్ర ఉన్న దేవాలయాలను పరిరక్షించేందుకు అఖిల పక్షం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న జీవోను రద్దు చేయక పోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమము ఉధృతం చేస్తామన్నారు.కేవలం కక్ష సాధింపు చర్యలతోనే రామాలయం ను దేవాదాయ శాఖలో విలీనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాల అభివృద్ధి పేరా ప్రభుత్వం స్వాదీనం చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు.రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయవ ద్దన్నారు.మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖ అధికారులు దేవాదాయ శాఖలో విలీనం ను నిరసిస్తూ మెదక్ మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి పట్టణం లోని రామాలయం గుడి ముందు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించగా పోలీసులు చేరుకొని విరమింపజేశారు. నిరసన లో యువ న్యాయ వాది జీవన్ రావ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, ఆంజనేయులు, బండ నరేందర్,అంజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.


# రోగాలకు ప్రమాదకరంగా మారిన చెట్లు

- కార్బన్డయాక్సైడ్ ఉత్పత్తి చేసి మొక్కలు
- మంచి చెడు తెలుసుకోలేని స్థితిలో అధికార వర్గం
- గుడ్డిగా అనామిక చెట్లను విష హర మొక్కలను నాటుతున్నారు
- ప్రజల ఆరోగ్యానికి తూట్లు పట్టించుకోని అధికారులు



హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్ గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో ఉండే వేప రాగి మర్రి మొక్కలు లాంటివి కాకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాల ద్వారా అనేక రకాల మొక్కలను ప్రభుత్వము అధికారులు పట్టణ ప్రాంతాల్లో పల్లె ప్రాంతాల్లో కూడా రోడ్ల మధ్యలో నాటడం జరిగింది రాక్షస రాజులైన ప్రజలకు ఆరోగ్యాన్ని ఫలాలనిచ్చే వృక్షాలను నాటినట్లు మనకు పురాణాలు ఇతిహాసాలు తెలుపుతాయి కనీసం ఆ చెట్టు పూర్వత్వాలు తెలుసుకోకుండా చెట్టును నాటడం అవివేకం గత 50 సంవత్సరాల క్రితం కూడా మన చుట్టూ మొక్కల రూపంలో విరివిగా కనిపించే నక్షత్ర వయ్యారిభామని పేరుతో పిలిచే ఈ మొక్క 1960లో భారతదేశానికి అమెరికా వారు గోధుమ రవ్వ విద్యార్థులకు అందించడానికి పంపించినప్పుడు అందులో కలుపు మొక్క గా వచ్చి ఈరోజు మన పరిసరాల్లో పుప్పటితో శ్వాస సంబంధమైన వ్యాధులు విషపూరితమైన వాతావరణం ఏర్పరుస్తుంది ఈ పర్యావరణ శాస్త్రజ్ఞులు ఎంతగా చెప్పినా ఇప్పటివరకు పట్టించుకోలేదు వీటి వల్ల పెంపుడు జంతువులకు మానవులకు కూడా శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయని తెలిపిన అధికారులు అధికార నాయకులు ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అదేవిధంగా గత ప్రభుత్వంలో హరితహారం పేరుపై పరిసరా కానీ పెట్టకుండా విదేశాల నుండి హైబ్రిడ్ విత్తనాలతో అనేక రకాల పువ్వులు పూసి తొందరగా పెరిగే చెట్లను పట్టణాలలో పల్లెల్లో రోడ్ల మధ్యలో నాటించడమే కాకుండా అధికారికంగా దానికి నీరు పోసి నాటి స్థానిక సంస్థలు ఎంతో ప్రయాసతో పెంచుకున్నారు. ఈ మధ్యకాలంలో కోనో కార్పస్ ఇవి విదేశాల్లో ఎంతో విషపూరిత వల్ల భారతదేశానికి విత్తనాలు వేసి ఇక్కడ ప్రజలను విషపూరితనం చేస్తున్నారు తెలువదని కాదు మనం ఒక పదార్థాన్ని తీసుకునేటప్పుడు సామాన్య మానవుడు కూడా దాని గురించి తెలుసుకొని మంచిదైతే వాడుకుంటాడు లేకుంటే వదిలేస్తాడు వృక్ష వ్యవసాయ శాస్త్రవేత్తలు విశ్వరూక్షాలు ఆరోగ్య వృక్షాలను తెలియకపోవడం విచారకరం దీనిపై ఎన్నోసార్లు వార్త పత్రికల్లో టీవీ ఛానల్ లో ముత్తుకున్న ఇప్పటివరకు పట్టించుకోకపోవడం శోచనీయం ఆరోగ్యాలని దెబ్బ తీసే ఇలాంటి చెట్లను నాటి ప్రజల ఆరోగ్యాలకు కారణం అవుతున్న వారిపై ఎలాంటి చర్యలకు అర్థం కావాలి కనీసం చేసిన పొరపాటును సరిదిద్దుకొని ఆ చెట్లను తొలగించవలసిన అవసరం జిల్లాస్థాయి అధికారుల నుండి స్థానిక సంస్థలు కూడా యుద్ధ ప్రాతిపదికన ఈ మొక్కలను తొలగించుకుంటే మునుమందు ఆరోగ్యాలు పూర్తిగా దెబ్బతింటాయని పర్యావరణ అంటున్నారు అధికారులు నిర్లక్ష్యం వీడి అకారణమైన వృక్షాలను తొలగించాలని ప్రజలు పర్యావరణవేత్తలు తెలుపుతున్నారు ఇలా కాకపోతే ఆరోగ్య పరిరక్షణపై ముందుకు వెళ్లడానికి పర్యావరణ వేత్తలు సిద్ధమవుతున్నారు స్థానికంగా మున్సిపాలిటీ పరిధి నుండి గ్రామపంచాయతీ వరకు ఈ విషపూరిత చెట్లు నాటడానికి కారణం ఎవరైతే కారణమయ్యారు వారే వీటిని తొలగించవలసిన అవసరం ఉంది ఏమి నిర్లక్ష్యం వహించిన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రజలు పర్యావరణ వేత్తలు అంటున్నారు

# భస్మహారతిలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనండి



హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్ పట్టణ శివారులోని వెంకటాపూర్ చౌరస్తాలో గల అత్యంత మహిమాన్వితమైన శక్తివంతమైన బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైక శివలింగం శ్రీ భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రావణ 2వ సోమవారం సందర్భంగా ఆగస్టు 4 సోమవారం సాయంత్రం 6 గంటలకు భస్మహారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు, బ్రహ్మశ్రీ మలమంచి గురురాజు శర్మలు శనివారం ఒక ప్రకటనలో. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసం శివుడికి అత్యంత ప్రీతి పాత్రమైందని భస్మహారతిలో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పరమేశ్వరుని కృపాకటాక్షాలు పొందాలని కోరారు. భస్మ హారతి అనంతరం కొక్కుల జోత్స శంకర్, శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ నారాయణ్ ఖేడ్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఈత చెట్ల పెంపకానికి గౌడన్నలకు భూములు ఇవ్వాలి

– కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి – జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రమేష్ గౌడ్



హైదరాబాద్ ఆగస్టు 2 సాక్ష్యం న్యూస్ అమరవీరులు యాధిలో గీతన్నలకు ఎన్నికలలో ఇచ్చిన హా మీదను నెరవేర్చాలని సామాజిక చైతన్య యాత్ర లో జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు జిల్లా వ్యాపితంగా నిర్వహిస్తున్న అమరవీరులయాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్రను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న, మహాత్మ జ్యోతిరావు పూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి అక్కడి నుండి మల్కాపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ యాత్రకు ముఖ్య అతిధిగా కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్. ఆశన్న గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈత తాటి చెట్ల పెంపకం కు ప్రతి కల్లుగీత సొసైటీలకు ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వాలని వాటి సంరక్షణ కోసం డ్రిప్పు బోరు మంజూరు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న గీత కార్మికులకు గౌడ కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొండాపూర్ మండలం ముని దేవునిపల్లి. మాందాపూర్ అలియాబాద్ గ్రామాలలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్న కల్లుగీత సొసైటీలకు ఎందుకు ఇవ్వడం లేదని ఆ యొక్క భూమిని బడా కాంట్రాక్టర్లకు ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తుందని. వారు అన్నారు. ఆ యొక్క భూమిని జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు ఈత తాటి చెట్ల పెంపకం కోసం జీవో 560 ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల చొప్పున ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్న సామాజిక చైతన్య యాత్ర.కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన వారినిగుర్తు చేసుకుంటూ గౌడ, గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లాలో సామాజిక చైతన్య యాత్ర నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆగస్టు 2 న బొల్లగాని పుల్లయ్య వర్ధంతి రోజు పురస్కరించుకొని గొల్లపల్లి గ్రామంలో ప్రారంభమైన ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18 న సంగారెడ్డిలో ఈ యాత్ర ముగుస్తుందన్నారు. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వీరి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని, హైదరాబాదులోని నీరా కేఫ్ ను టెండర్ వేసి వచ్చిన ఆదాయంతో గీత కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని అన్నారు. ఈ యాత్రల సందర్భంగా ప్రమాద నివారణకు తీసుకోవలసిన చర్యలు, కాటమయ్య రక్షణ కవచం ప్రాధాన్యత, ఆరోగ్య సంరక్షణ , స్ఫూర్తిదాతల జీవిత విశేషాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అమరవీరుల స్ఫూర్తితో రాబోయే రోజులలో కల్లుగీత వృత్తి రక్షణ కోసం గీతకార్మికుల ఉపాధి కోసం గౌడ కులస్తుల సంక్షేమం కోసం ఉద్యమిస్తామని ఈ ఉద్యమంలో గౌడ సోదరులు గీతా కార్మికులు వృత్తి శ్రేయోభిలాషులు గౌడ ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్ రమేష్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, నాగరాజు గౌడ్,రామా గౌడ్, వెంకటేశం గౌడ్, కుమార్ గౌడ్, మల్కాపూర్ టిటిసిఎస్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, గొల్లపల్లి టిటిసిఎస్ అధ్యక్షులు అనంతయ్య గౌడ్,బాలా గౌడ్ రామకృష్ణ గౌడ్,వెంకటేశం గౌడ్, నరేందర్ గౌడ్, రవి గౌడ్, నరసింహగౌడ్, అనంతరామ్ గౌడ్, వెంకటయ్య గౌడ్,నరేష్ గౌడ్,కృష్ణ గౌడ్,కిరణ్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# కేఎల్ రాహుల్ -అంపైర్ మధ్య మాటల యుద్ధం

ప్రస్తుతం భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఆఖరి టెస్ట్ మ్యాచ్‌లో మైదానంపై వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అసలు మూడో టెస్టు మ్యాచ్ నుంచి ఇరు జట్ల మధ్య ఎప్పుడూ ఏదో ఒక చిన్నపాటి వాగ్వాదం జరుగుతూనే ఉంటుంది. అదే విధంగా ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్ లో, ఒక చిన్న ఘటన ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద వాదనకు దారితీసింది. భారత వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్, అంపైర్ కుమార్ ధర్మసేన మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో 22వ ఓవర్లో భారత యువ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ, బ్యాట్స్‌మెన్ జో రూట్‌కి బౌన్సర్ వేశాడు. ఆ బంతి తర్వాత, ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రూట్, ప్రసిద్ధ్ బౌలింగ్ లో ఫోర్ కొట్టి ఏదో కామెంట్ చేశాడు. దీనికి ప్రసిద్ధ్ కూడా మళ్లీ బదులిచ్చాడు. ఈ వివాదం పెరుగుతున్నదని గ్రహించిన అంపైర్ కుమార్ ధర్మసేన జోక్యం చేసుకుని, ప్రసిద్ధ్ కృష్ణను హెచ్చరించారు. ఈ సంఘటన తర్వాత, ప్రసిద్ధ్ తో పాటు రూట్‌ని హెచ్చరించనందుకు కేఎల్ రాహుల్ అంపైర్ ధర్మసేనపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. రాహుల్, అంపైర్‌ను "మేము ఏం కావాలనుకుంటున్నారు? ఏమి మాట్లాడకుండా సైలెంట్‌గా ఆడాలా?" అని ప్రశ్నించాడు. దీనికి అంపైర్, "మీరు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, బౌలర్ వచ్చి మిమ్మల్ని ఏదైనా అంటే, అది మీకు నచ్చుతుందా? అందుకే ఇలా చేయొద్దు." అని రాహుల్‌కి చెప్పాడు. దీనికి రాహుల్, "అంటే మేము కేవలం బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఇంటికి వెళ్లాలా?" అని తిరిగి ప్రశ్నించాడు. దీంతో అంపైర్ ధర్మసేన తీవ్రమైన స్వరంతో, "మ్యాచ్ అయిపోయిన తర్వాత దీని గురించి మాట్లాడుకుందాం. నాతో ఈ విధంగా మాట్లాడకూడదు" అని అన్నారు. ఈ ఘటన తరువాత కేఎల్ రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణలపై ఐసీసీ చర్యలు తీసుకుంటుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఐసీసీ నియమాల ప్రకారం, అంపైర్‌తో వాదించడం అనేది లెవెల్-1 లేదా లెవెల్-2 నేరంగా పరిగణించవచ్చు. దీనికి ఆటగాళ్లకు జరిమానా, డిమెరిట్ పాయింట్లు, భవిష్యత్తు మ్యాచ్‌లలో నిషేధం విధించే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు అంపైర్ లేదా మ్యాచ్ రిఫరీ నుండి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు.





# సత్తాచాటిన భారత బౌలర్లు
## ఇంగ్లాండ్ 247 ఆలౌట్

ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య జరుగుతున్న ఐదో టెస్టు రసవత్తరంగా జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ ను నిలువరించిన భారత్.. తమ రెండో ఇన్నింగ్స్ ను మెరుగ్గా ప్రారంభించింది. శుక్రవారం రెండోరోజు ఆటముగిసేసరికి రెండో ఇన్నింగ్స్ లో భారత్ 18 ఓవర్లలో రెండు వికెట్లకు 75 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్ ఫిఫ్టీ (49 బంతుల్లో 51 బ్యాటింగ్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సూపర్ టచ్ లో కనిపించాడు. క్రీజులో అతనితోపాటు నైట్ వాచ్ మన్ ఆకాశ్ దీప్ (4 బ్యాటింగ్) ఉన్నాడు. ఓవరాల్ గా ఇండియా ఆధిక్యం 52 పరుగులకు చేరుకుంది. ఓపెనర్ కేటఎల్ రాహుల్ (7), సాయి సుదర్శన్ (11) విఫలమయ్యారు. జోష్ టంగ్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. శనివారం మొత్తం బ్యాటింగ్ చేసి, వీలైనంత ఎక్కువగా టార్గెట్ ను ఇంగ్లాండ్ కు విధించాలని టీమిండియా భావిస్తోంది. అంతకుముందు ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, ఇండియా 224 పరుగులు చేసింది. ఐదు టెస్టుల అండర్సన్- టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. పేసర్లకు స్వర్గధామమైన ఈ వికెట్ పై బౌలర్లు శుక్రవారం పండుగ చేసుకున్నారు. రెండో రోజు ఏకంగా 16 వికెట్లు నేలకూలడం విశేషం. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 204/6 తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇండియా.. మరో 20 జోడించి మిగతా నాలుగు వికెట్లు కోల్పోయింది. కరుణ్ నాయర్ తన అర్ద సెంచరీకి మరో ఐదు పరుగులు జోడించి ఔటవగా, గస్ అట్కిన్సన్ భారత లోయర్ ఆర్డర్ ను కకావికలం చేశాడు. వాషింగ్టన్ సుందర్ (26)లతోపాటు మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి, ఫైఫర్ పూర్తి చేసుకున్నాడు. దీంతో భారత ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. మిగతా బౌలర్లలో జోష్ టంగ్ కు ఒక వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్ అదిరే ఆరంభం దక్కింది. ఓపెనర్లు జాక్ క్రాలీ (64), బెన్ డకెట్ (43) జట్టుకు శుభారంభాన్నిచ్చారు. తొలి వికెట్ కు వేగవంతంగా ఆడి 77 బంతుల్లోనే 92 పరుగులు జోడించారు. అయితే డకెట్ వికెట్ తీసిన ఆకాశ్ దీప్ బ్రేక్ ఇచ్చాడు.

ఆ తర్వాత ప్రసిధ్ నాలుగు, సిరాజ్ మూడు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్ ను దెబ్బ తీశారు. మిడిలార్డర్ బ్యాటర్ హేరీ బ్రూక్ అద్భుతమైన ఫిఫ్టీ (53)తో చెలరేగడంతో ఇంగ్లాండ్ కు 23 పరుగుల ఆధిక్యం దక్కింది. ఈ మ్యాచ్ లో కేవలం ముగ్గురు పేసర్లు మాత్రమే బరిలోకి దిగగా, వారే ఇంగ్లాండ్ ఆలౌట్ చేయడం విశేషం. ఇక ఇంగ్లాండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ గాయం కారణంగా ఈ టెస్టులో అందుబాటులో ఉండటం లేదు. దీంతో ముగ్గురు పేసర్లతోనే ఇంగ్లాండ్.. రెండో ఇన్నింగ్స్ లో బౌలింగ్ చేయించనుంది. ఇక వీలైనంత ఎక్కువ పరుగులు చేసి, ఇంగ్లాండ్ కు కాస్త కష్ట సాధ్యమైన టార్గెట్ నిర్దేశించాలని టీమిండియా పట్టుదలగా ఉంది. అలాగే ఈ మైదానంలో అత్యధిక ఛేదన 263 కావడం విశేషం. ఇంగ్లాండ్ కు అంతకంటే ఎక్కువ టార్గెట్ విధించాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.



## 2025 ఆసియా కప్ లో బుమ్రా ఆడటం కష్టమే

భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5వ టెస్ట్ మ్యాచ్ ఆడటం లేదు. కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతున్న సిరీస్‌లోని కీలకమైన చివరి టెస్టులో బుమ్రా లేడు. వాస్తవానికి చివరి టెస్ట్ నుంచి అతడికి బీసీసీఐ విశ్రాంతి ఇచ్చింది. బుమ్రా త్వరలో జరగనున్న ఆసియా కప్‌లో ఆడటం కష్టమేనని వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో నిర్వహిస్తున్న ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో కేవలం 3 టెస్టులు మాత్రమే బుమ్రా అందుబాటులో ఉంటాడని సిరీస్ కు ముందే బీసీసీఐ స్పష్టం చేసింది. అందుకు తగ్గట్లుగానే స్టార్ పేసర్ మూడు టెస్టులు మాత్రమే ఆడాడు, రెండు టెస్టులకు అందుబాటులో లేడు. శుక్రవారం ప్రారంభమైన చివరి టెస్టు జట్టు నుంచి బుమ్రాను రిలీజ్ చేశారు. ముఖ్యమైన విషయం ఏంటంటే, కెన్నింగ్టన్ ఓవల్‌లో ప్రాక్టీస్ సెషన్‌కు కూడా బుమ్రా రాలేదు. ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ సైతం ఈ టెస్టు ఆడటం లేదు. కానీ బుమ్రాలా కాకుండా స్టోక్స్ తన జట్టుతోనే ఉన్నాడు. ఆల్ రౌండర్ ప్రాక్టీస్ సెషన్‌లకు హాజరయ్యాడు. కానీ జస్ప్రీత్ బుమ్రా ఆ పని చేయలేదు. వర్క్‌లోడ్ కింద జస్ప్రీత్ బుమ్రా ఆసియా కప్ నుంచి సైతం దూరంగా ఉండే అవకాశం ఉంది. 2025 ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆసియా కప్ ఫైనల్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఆ వెంటనే అక్టోబర్ 2 నుండి వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. దాంతో బుమ్రాపై ఓవర్ లోడ్ ఉండకూడదని, టెస్ట్ సిరీస్ కోసం పేసర్ కావాలనుకుంటే ఆసియా కప్ నుంచి తనకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. "ఇది కష్టమైన నిర్ణయం అని చెప్పవచ్చు. బుమ్రాకు టెస్ట్ క్రికెట్ అంటే ఇష్టం. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్లు కూడా మనకు చాలా ముఖ్యం. టీ20 విషయానికొస్తే జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌కు అందుబాటులో ఉంటాడు. ఇది టీ20 ప్రపంచ కప్ కోసం భారత్‌కు కీలకమైన సిరీస్ కానున్నాయి" అని న్యూస్ ఏజెన్సీ పీటీఐ వర్గాల సమాచారం అని రాసుకొచ్చింది. గత టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సైతం పొట్టి ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నివేదికలో ఉటంకిస్తూ, "ఒకవేళ జస్ప్రీత్ బుమ్రా 2025 ఆసియా కప్ ఆడితే కనుక అహ్మదాబాద్‌లో జరిగే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండడు. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ కోసం జట్టులో బుమ్రా అవసరం ఉంటుందని అందరికీ తెలుసు. అతను ఆసియా కప్ ఆడితే వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకుంటాడు. విండీస్ సిరీస్ వదులుకోవాలంటే ఆసియా కప్ లో బుమ్రాను చూడవచ్చు" అని పీటీఐ పేర్కొంది.

## ఆకాష్ దీప్‌పై రికీ పాంటింగ్ ఆగ్రహం వ్యక్తం

టీమిండియా యువ పేసర్ ఆకాష్ దీప్‌పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మైదానంలో వికెట్ తీసిన తర్వాత ఆకాష్ దీప్ వ్యవహరించిన తీరు సరైంది కాదన్నాడు. ఇంగ్లండ్‌తో ఓవల్ వేదికగా జరగుతున్న ఐదో టెస్ట్‌లో బెన్ డకెట్ ఔటైన తర్వాత ఆకాష్ దీప్ అతిగా ప్రవర్తించాడు. తన బౌలింగ్‌లో ఔటై పెవిలియన్ చేరుతున్న డకెట్ భుజాలపై చేతులు వేసి మరి ఏదో మాట్లాడాడు. సహజంగా బ్యాటర్ ఔటైన తర్వాత చాలా చికాకులో ఉంటాడు. ఇలాంటి సందర్భంలో బౌలర్ మందలించినా బ్యాటర్‌కు కోపం వస్తుంటుంది. అలాంటిది ఆకాష్ దీప్ ఎగతాళి చేస్తూ బెన్ డకెట్‌పై చేతులు వేసి మరి సెండాఫ్ ఇచ్చాడు. ఆకాష్ దీప్ చర్యకు ఏ మాత్రం సహనం కోల్పోని బెన్ డకెట్ మౌనంగానే మైదానం వీడాడు. అయితే ఈ చర్యను మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. భారత మాజీ ఆటగాళ్లతో పాటు ఇతర దేశ ప్లేయర్లు కూడా ఆకాష్ దీప్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఘటనపై అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన రికీ పాంటింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. తానే బెన్ డకెట్ స్థానంలో ఉండి ఉంటే ఆకాష్ దీప్ చెంపలు వాయించేవాడినని తెలిపాడు. సంయమనం పాటించిన బెన్ డకెట్‌పై



ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ ఘటన చూసినప్పుడు నాకు వారు స్నేహితులై ఉండాలి లేదా ఇద్దరు కలిసి ఆడిన సందర్భమైనా ఉండాలని అనుకున్నాను. లోకల్ పార్క్ గేమ్‌లో తప్పా మరెక్కడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవు. నేనే బెన్ డకెట్ స్థానంలో ఉంటే ఆకాష్ దీప్ చెంపలు వాయించేవాడిని. కానీ బెన్ డకెట్ సంయమనం పాటించడం బాగుంది. సహజంగానే అతని ఆట అంటే నాకు చాలా ఇష్టం. తాజా ఘటనలో మౌనంగా ఉండటంతో అతను నాకు మరింత నచ్చాడు.'అని రికీ పాంటింగ్ చెప్పుకొచ్చాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌటవ్వగా.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులు చేసింది. 27 పరుగుల లోటు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 75/2తో నిలిచింది. క్రీజులో యశస్వి జైస్వాల్(51 బ్యాటింగ్)తో పాటు ఆకాష్ దీప్(4) ఉన్నాడు.

## మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి
### లేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం
### విడాలకుపై తొలిసారి స్పందించిన చాహల్

టీమ్‌ఇండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఎట్టకేలకు ధన శ్రీ వర్మతో విడాకుల విషయంపై మాట్లాడాడు. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న చాహల్ తన విడాకులకు గల కారణాలు వెల్లడించాడు. ఈ నిర్ణయం ఒక్కరోజులో తీసుకుంది కాదని, చాలా ఆలోచించిన తర్వాతే తాను ధన శ్రీతో విడిపోయినట్లు చెప్పుకొచ్చాడు. "వివాహ బంధానికి స్వస్తి చెప్పి, విడాకులు తీసుకోవాలన్న ఆలోచన మా ఇద్దరికీ ఉండేది. అయితే ఈ విషయం ఆఖరి వరకూ గోప్యంగానే ఉంచాలని నిర్ణయించుకున్నాం. మా పర్సనల్ లైఫ్ గురించి బయట పెట్టకూడదనే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. అంతేకాదు మా ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నప్పటికీ చాలాకాలం బయటి ప్రపంచానికి భార్యాభర్తలుగానే కనిపించాం""మేమిద్దరం మా పర్సనల్ కెరీర్‌లో సక్సెస్ కావాలని అనుకున్నాం. అందుకే రిలేషన్‌షిప్‌కు ప్రాధాన్యం ఇవ్వలేకపోయాం. మా మధ్య ఎమోషన్స్ తెగిపోయాయి. ఇద్దరి ఆశయాలు, ఆలోచనలు, వ్యక్తిత్వాలు ఒకే మార్గంలో




లేనప్పుడు రిలేషన్‌షిప్‌పై ఎఫెక్ట్ పడుతుంది. రిలేషన్‌షిప్‌లో కాంప్రమైస్ అవ్వడం చాలా ముఖ్యం. ఒకరు కోపంగా ఉన్నప్పుడు, ఇంకొకరు సైలెంట్‌గా వాళ్లు చెప్పింది వినాలి. ఒక్కోసారి ఇద్దరి వ్యక్తుల వ్యక్తిత్వాలు మ్యాచ్ అవ్వవు" 'కెరీర్‌లోపై సీరియస్‌గా ఉన్నప్పుడు భాగస్వామికి సమయం ఇవ్వడం కష్టం అవుతుంది. ఆ పరిస్థితులను మరొకరు అర్థం చేసుకోవాలి. నేను టీమ్‌ఇండియాకు ఆడుతున్నా, ఆమె తన ప్రొఫెషన్‌లో ఉంది. ఇలా 1-2 సంవత్సరాలు కొనసాగింది. ప్రతీ ఒక్కరికీ తమ కెరీర్‌లో పర్సనల్ గోల్స్ ఉంటాయి. ఓ భాగస్వామిగా ఇద్దరూ పరస్పరం మద్దతు ఇచ్చుకోవాలి. నువ్వు ఏదో సాధించాలని 18-20 ఏళ్లుగా కష్టపడుతుంటే, ఆ కలను రిలేషన్‌షిప్ కోసం వదులుకోకూడదు" అని చాహల్ పేర్కొన్నాడు. అలాగే ధన శ్రీతో విడిపోయిన తర్వాత తనను మోసగాడు అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని చాహల్ గుర్తుచేసుకున్నాడు. ఆ సమయంలో కొన్నిసార్లు తనకు సూసైడ్ ఆలోచనలు కూడా వచ్చాయని తెలిపాడు. "డివోర్స్ తర్వాత చాలామంది నన్ను మోసగాడిగా అభివర్ణించారు. కానీ నేనెప్పుడూ ఎవరిని కూడా మోసం చేయలేదు. చాలా నమ్మకమైన వ్యక్తిని నేను. నాలాంటి వ్యక్తిని మీరు చూడరు. నా విషయంలో కొంతమందికి ఏం జరిగిందో మాత్రం నాకు తెలియదు. కానీ నన్ను తప్పుబట్టారు""చాలామంది విమర్శించారు కూడా. మోసగాడు అంటూ కామెంట్లు కూడా చేశారు. నాకు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. వారితోనే కలిసి పెరిగాను. మహిళలను ఎలా గౌరవించాలనేది, నా తల్లిదండ్రులు నేర్పారు. నాకు సంస్కారం ఉంది. కానీ, నా పేరును ఇతరులతో లింక్ చేసి, వాళ్ల వ్యూస్ కోసం చాలా కథనాలు రాశారు. అలాంటి సమయంలో తీవ్ర ఒత్తిడికి గురయ్యా. రోజులో 2 గంటలే నిద్ర పోయిన సందర్భాలూ ఉన్నాయి. 45 రోజులపాటు కంటిమీద కునుకు లేదు. క్రికెట్ నుంచి విరామం తీసుకున్నా. దేనిపైనా ఏకాగ్రత పెట్టలేకపోయాను. దీంతో నా ఫ్రెండ్స్‌తో కొన్నిసార్లు సూసైడ్ ఆలోచనలు కూడా షేర్ చేసుకున్నా" అని చాహల్ చెప్పుకొచ్చాడు.

## సచిన్ రికార్డును బద్ధలు కొట్టిన జో రూట్

ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ జో రూట్ భారత్‌తో జరుగుతున్న ఓవల్ టెస్ట్‌లో ఒక గొప్ప రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో అతను కేవలం 29 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక



ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నాడు. స్వదేశంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో దిగ్గజం సచిన్ టెండూల్కర్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఓవల్ టెస్ట్‌లో రూట్ తన కెరీర్‌లో 84వ హోమ్ టెస్ట్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌లో 29 పరుగులు చేయడం ద్వారా అతను స్వదేశంలో మొత్తం 7224 పరుగులు పూర్తి చేశాడు. సచిన్ టెండూల్కర్ తన కెరీర్‌లో ఆడిన 94 హోమ్ టెస్ట్‌లలో 7216 పరుగులు చేశారు. ఈ గణాంకాలతో రూట్ ఇప్పుడు హోమ్ టెస్ట్‌లలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ జాబితాలో రూట్ కంటే ముందు ఉన్నది కేవలం ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ 92 హోమ్ టెస్ట్‌లలో 7258 పరుగులు సాధించాడు. ఓవల్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రూట్ గనుక మరో 35 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, అతను పాంటింగ్‌ను కూడా అధిగమించి, కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడు. ఓవల్ టెస్ట్ మ్యాచ్ విషయానికి వస్తే, భారత్ రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఆట ముగిసే సమయానికి 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసి, ఇంగ్లండ్‌పై 52 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 51 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు, అతనికి నైట్‌వాచ్‌మ్యాన్ ఆకాశ్‌దీప్ సింగ్ తోడుగా ఉన్నాడు. అంతకుముందు, ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 247 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్ 224 పరుగుల వద్ద ముగిసింది. ఓవల్ పిచ్ బ్యాట్స్‌మెన్‌లకు అనుకూలంగా ఉందని భావిస్తున్నారు, కాబట్టి జో రూట్‌కు రికీ పాంటింగ్ రికార్డును బద్దలు కొట్టడానికి ఇది ఒక మంచి అవకాశం. అతను గనుక రెండో ఇన్నింగ్స్‌లో కూడా రాణిస్తే, టెస్ట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు అతని పేరు మీద నమోదు అవుతుంది.



## కోహ్లీ రికార్డును బద్దలు కొట్టిన శుభ్‌మన్ గిల్

ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్ నుంచి టీమ్‌ఇండియా కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్.. ఆటగాడిగానూ తన ఆటతో రికార్డులు బద్దలు కొడుతున్నాడు. ఓవల్ వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో పరుగుల జాబితాలో భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని అధిగమించాడు. ప్రస్తుతం జరుగుతున్న అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ బ్యాటింగ్ ప్రదర్శన అసాధారణమైనది. ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటివరకు 722 పరుగులు చేయగా.. యావరేజ్ 90గా ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన ఒకే మ్యాచ్‌లో అతని రికార్డు బద్దలు కొట్టిన 430 పరుగులు చేసి.. అలన్ బోర్డర్‌తో పాటు రెండు ఇన్నింగ్స్‌లలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన రెండవ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారతదేశం తరపున కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ 2016 రికార్డును కూడా గిల్ బద్దలు కొట్టాడు. ఒకే సిరీస్‌లో అతను నాలుగు సెంచరీలు సాధించి, సునీల్ గవాస్కర్, డాన్ బ్రాడ్‌మాన్ వంటి దిగ్గజాల రికార్డులను సమం చేశాడు. ఈ సిరీస్‌లో గిల్ ఫామ్ భారతదేశానికి చాలా కీలకంగా ఉంది. స్టార్ బ్యాట్స్‌మన్ కేఎల్ రాహుల్‌తో కలిసి, విదేశాల్లో టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ పార్ట్‌నర్స్‌గా నిలిచారు. గత 50 ఏళ్లలో ఏ టీమ్‌ఇండియా బ్యాటింగ్ పార్ట్‌నర్స్ కూడా ఈ ఘనత సాధించలేదు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో బౌలర్లు ఇబ్బంది పడుతున్నప్పటికీ గిల్ నిలకడ భారతదేశాన్ని ఆటలో నిలిపాడు. ఇప్పుడు తాజాగా వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పరుగుల జాబితాలో విరాట్ కోహ్లీని అధిగమించాడు కెప్టెన్ శుభ్‌మన్ గిల్.



# అగ్ని తుఫాను వచ్చేసింది

## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్' విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శక్తివంతమైన పాత్ర ఓజాస్ గంభీరగా అలరించనున్న చిత్రం 'ఓజీ' (They Call Him OG). పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియుల్లో ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఓజీ' చిత్రం నుంచి మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్' విడుదలైంది. ఈ గీతం నిజంగానే ఓ అగ్ని తుఫానులా ఉంది.

డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఓజీ' చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ భీకరమైన గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాకుడిగా రవి కె చంద్రన్, ఎడిటర్ గా నవీన్ నూలి వ్యవహరిస్తున్నారు.

తమన్ స్వరపరిచిన 'ఫైర్ స్టార్మ్' గీతం రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తోంది. ఓజాస్ గంభీర పాత్ర ఏ స్థాయిలో ఉండబోతుందో తెలిపేలా తమన్ సంగీతం ఎంతో పవర్ ఫుల్ గా ఉంది. అదిరిపోయే ఎలక్ట్రానిక్ బీట్స్, భారీతనం, రా ఇంటెన్సిటీని మిళితం చేస్తూ సాగిన ఈ గీతం అగ్ని తుఫానుని తలపిస్తోంది.

పవన్ కళ్యాణ్ యొక్క వ్యక్తిత్వానికి నివాళి అన్నట్టుగా ధైర్యంతో నిండిన ఈ పాట సాహిత్యం కూడా అద్భుతంగా ఉంది. ప్రముఖ నటుడు శింబు ఈ పాటకు తన శక్తివంతమైన గాత్రాన్ని అందించారు. ఉద్వేగం, ఉత్సాహంతో నిండిన ఆయన స్వరం.. ఈ పాటను మరోస్థాయికి తీసుకొనివెళ్ళింది.

'ఓజీ' ఫీవర్ కి ఒక అద్భుతమైన ఆరంభం 'ఫైర్ స్టార్మ్' గీతం 'ఓజీ' సినిమా ప్రమోషన్ కు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈ ట్రాక్‌ను అభిమానులు 'బ్యాంగర్' మరియు 'సంగీత తుఫాను'గా అభివర్ణిస్తున్నారు. థియేటర్లలో అభిమానులు ఉత్సాహంతో ఈలలు వేసేలా ఫైర్ స్టార్మ్ గీతం యొక్క సంగీతం, సాహిత్యం ఉన్నాయి.


విడుదలైన క్షణం నుండే సామజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టిస్తోంది 'ఫైర్ స్టార్మ్' గీతం. రీల్స్, ఫ్యాన్ ఎడిట్స్, మాస్ సెలబ్రేషన్స్ తో సోషల్ మీడియా దద్దరిల్లిపోతోంది.

'ఓజీ' ఫీవర్ లో పవర్ స్టార్ అభిమానులు సినిమాలోని గ్యాంగ్‌స్టర్ వైబ్ కి అద్దంపట్టేలా ఉన్న 'ఫైర్ స్టార్మ్' గీతంపై పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. హాలీవుడ్ స్థాయిలో సంగీతం ఉందని ప్రశంసిస్తున్నారు. తమన్ ఇప్పటివరకు స్వరపరిచిన అత్యుత్తమ గీతాలలో ఒకటిగా దీనిని అభివర్ణిస్తున్నారు. 'ఫైర్ స్టార్మ్' గీతం విడుదలతో 'ఓజీ' సంగీత ప్రచారం అధికారికంగా ఘనంగా ప్రారంభమైంది. దీంతో సినిమా నుంచి తదుపరి రాబోయే కంటెంట్ పై అంచనాలు ఆకాశాన్నంటాయి. ఓజీ' చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ సినిమా ఏ స్థాయిలో ఉండబోతుందో తెలిపేలా 'ఫైర్ స్టార్మ్' గీతం ఉంది. వెండితెరపై అద్భుతమైన ఓ భారీ యాక్షన్ సినిమాని చూడబోతున్నామనే హామీని ఈ పాట ఇచ్చింది.

### అభిమానుల కళ్ళల్లో ఆనందాన్ని చూసేలా చేసిన చిత్రం

# 'కింగ్‌డమ్'

### కథానాయకుడు విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**కింగ్‌డమ్ సినిమాకి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే ఏమనిపిస్తుంది?**

చాలా చాలా సంతోషంగా ఉంది. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాలలో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉంది.

**ఇంతటి విజయం దక్కడంపై మీ స్పందన ఏంటి?**

కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా అలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగింది.

**దర్శకుడు గౌతమ్ తిన్ననూరి గురించి?**

గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు.

**రెండవ భాగం ఎలా ఉండబోతుంది?**

ఈ కథలో చాలా లేయర్స్ ఉన్నాయి. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో ప్రధానంగా కథ ఉంటుంది. కానీ, ఇందులో దేశభక్తికి సంబంధించిన అంశముంది. అలాగే, ఒక తెగకు చెందిన నాయకుడి గురించి ఉంటుంది. ఇలా ఇన్ని అంశాలను ఒకే భాగంలో చెప్పడం సాధ్యంకాదు. అందుకే రెండు భాగాలుగా చెప్పాలని నిర్ణయించుకున్నాము. తన అన్నయ్య శివ కోసం సూరి చేసిన ప్రయాణాన్ని మొదటి భాగంలో చూశాం. రెండవ భాగానికి సంబంధించి గౌతమ్ దగ్గర గొప్ప గొప్ప ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండవ భాగంగా ఇంకా అద్భుతంగా ఉండబోతుంది.

**ఈ సినిమాలో ఆయుధాలతో ఓటింగ్ వేసే సన్నివేశాలకు మంచి స్పందన వస్తోంది. ఆ సీన్స్ చెప్పినప్పుడు మీ రియాక్షన్ ఏంటి?**

గౌతమ్ కథ చెప్పినప్పుడు ఓటింగ్ వేసే సన్నివేశాల గురించి చెప్పాడు కానీ, ఆ ప్రాసెస్ ఎలా ఉంటుందో చెప్పలేదు. ఆ తర్వాత ఇలా గన్‌లు, కత్తుల వంటి ఆయుధాలతో ఓటింగ్ ఉంటుంది చెప్పినప్పుడు కొత్తగా అనిపించింది. ఆ కొత్తదనమే ప్రేక్షకుల మెప్పు పొందడానికి కారణమైంది అనిపిస్తుంది.

**కింగ్‌డమ్ కోసం మీరు ఎలాంటి హోం వర్క్ చేశారు?**

ఈ కథ విన్న తర్వాత అసలు ఆ కాలంలో ఎలా మాట్లాడేవారు, ఎలాంటి దుస్తులు వేసుకునేవారు వంటి విషయాలు తెలుసుకోవడం మొదలుపెట్టాను. రిఫరెన్స్ కోసం పలు వెబ్ సిరీస్ లు చూశాను. అలాగే లుక్ పరంగానూ మరింత దృఢంగా కనిపించే ప్రయత్నం చేశాను. ఒక నటుడిగా ఎప్పుడూ ఫిట్ గా ఉండటానికి ఇష్టపడతాను. అయితే ఇందులో అన్నయ్యని తిరిగి తీసుకురావడం కోసం ఆ సామ్రాజ్యంలోకి అడుగుపెట్టే సమయంలో బల్క్ గా కనిపించాలనే ఉద్దేశంతో దాదాపు ఆరు నెలలు ప్రత్యేక కసరత్తులు చేశాను.

**ఈ సినిమాకి మీకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి?**

ప్రేక్షకులు, అభిమానులు ఈ సినిమాపై కురిపిస్తున్న ప్రేమనే నా దృష్టిలో బెస్ట్ కాంప్లిమెంట్. వాళ్ళకి సినిమా నచ్చడం ఎక్కువ సంతృప్తిని ఇస్తుంది. చాలా రోజుల తరువాత అభిమానుల కళ్ళల్లో ఆనందాన్ని చూశాను. మొదటి షో పూర్తవ్వగానే చాలామంది ఫోన్లు చేసి 'మనం హిట్ కొట్టినం' అని చెప్తుంటే మాటల్లో చెప్పలేనంత ఆనందం కలిగింది.

**ఈ చిత్రంలో మీరు షిప్ ను లాగే సీన్ జెర్సీ మూమెంట్ లాంటిదని చెప్పవచ్చు. ఆ షూటింగ్ సమయంలో మీ ఫీలింగ్ ఏంటి?**

మే నెలలో మండుటెండలో ఆ సీన్ షూట్ చేశాము. చిత్రీకరణ సమయంలో ఓ మంచి సన్నివేశం చేస్తున్నామన్న సంతృప్తితో చేశాము తప్ప.. జెర్సీ మూమెంట్ అనే ఆలోచనతో చేయలేదు. ఇప్పుడు ప్రేక్షకులు ఆ సీన్ గురించి గొప్పగా మాట్లాడటం చాలా సంతోషాన్ని ఉంది.

**సినీ పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రశంసలు వచ్చాయి?**

సినిమా చూసి సుకుమార్ గారు ఫోన్ చేశారు. సినిమా తనకు ఎంతగానో నచ్చిందని చెప్పారు. నాకు సుకుమార్ గారంటే ఎంతో ఇష్టం. ఆయన నుంచి ప్రశంస రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది.

**సుకుమార్ గారితో మీ సినిమా ఎప్పుడు?**

అర్జున్ రెడ్డి సమయం నుంచే నేను, సుకుమార్ గారు కలిసి సినిమా చేయాలి అనుకుంటున్నాం. ఆయనకు కూడా నేనంటే ఇష్టం. భవిష్యత్ లో మా కలయికలో సినిమా వస్తుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం అయితే నా దృష్టి అంతా నా చేతిలో ఉన్న సినిమాలపైనే ఉంది.

**కింగ్‌డమ్ విజయం మీ తదుపరి సినిమాలపై ఎలాంటి ప్రభావాన్ని చూపబోతుంది?**

ఏ సినిమా చేసినా ప్రేక్షకులకు ఓ మంచి సినిమా ఇవ్వాలనే లక్ష్యంతోనే చేస్తాను. తదుపరి సినిమాని రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో చేస్తున్నాను. నా సినీ జీవితంలో మొదటిసారి రాయలసీమ నేపథ్యంలో చేస్తున్న చిత్రమిది. నాకు సీమ యాస అంటే చాలా ఇష్టం. అనంతరం రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాను. ఆంధ్రా నేపథ్యంలో సరికొత్త కథతో ఆ చిత్రం ఉంటుంది. రాహుల్, రవి ఇద్దరూ ఎంతో ప్రతిభగల దర్శకులు. ఇద్దరూ అద్భుతమైన కథలను సిద్ధం చేశారు.

## 'త్రిబాణధారి బార్బరిక్' నుంచి ఊపునిచ్చే మాస్ నంబర్ 'ఇస్కితడి ఉస్కితడి'తో అదరగొట్టేసిన ఉదయభాను



వెర్సటైల్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. కొత్త పాయింట్, కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిదాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు ఇప్పటికే ప్రేక్షకులను అలరించాయి. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో తాజాగా ఓ మాస్ నంబర్‌ను వదిలారు. ఈ స్పెషల్ సాంగ్‌లో ఉదయ భాను అందరినీ ఆకట్టుకున్నారు. "ఇస్కితడి ఉస్కితడి" అంటూ సాగే ఈ పాటను రఘు రామ్ రచించారు. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన ఈ పాట అందులోనూ ఉత్సాహాన్ని నింపేలా ఉంది. ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన బాణీకి బీ, సీ సెంటర్లు ఊగిపోయేలా ఉన్నాయి. ఇక ఇందులో ఉదయ భాను స్టెప్పులు స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి.ఇప్పటి వరకు వదిలిన 'నీ వల్లే నీ వల్లే', అనగనగా కథలా, బార్బరిక్ థీమ్ సాంగ్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయ్యాయి. రిలీజ్ కోసం చిత్రయూనిట్ ప్రమోషన్ కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది. ఈ చిత్రంలో సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్ వంటి వారు నటించారు. ఇక ఉదయ భాను పాత్ర మరింత ప్రత్యేకంగా ఉండబోతోందని తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీని టీం ప్రకటించనుంది.

## 'బకాసుర రెస్టారెంట్' అందరూ కుటుంబంతో కలిసి చూడదగ్గ పర్ఫెక్ట్ ఎంటర్‌టైనర్: నటుడు ప్రవీణ్

వినోదంతో పాటు ఎమోషన్‌ను మేళవించి.. ప్రేక్షకులను రెండున్నర గంటలు ఎంటర్‌టైన్ చేయడమే ధ్యేయంగా రూపొందిన చిత్రం 'బకాసుర రెస్టారెంట్' ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమౌతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈవేడుకకు హీరో సుధీర్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా



సుధీర్ బాబు మాట్లాడుతూ " ప్రవీణ్ నాకు వన్‌ఆఫ్ ఫేవరేట్ యాక్టర్. నన్ను ఏ దర్శకుడు అడిగినా నేను ప్రవీణ్ పేరు చెబుతాను. ఏ సినిమా అయినా ఎలా సక్సెస్ చేయాలో తపన పడుతుంటాడు. ప్రవీణ్ ఈ సినిమాతో హీరోగా మారుతున్నాడు. మంచి నటుడే కాదు మంచి వ్యక్తి కూడా. అందరి మంచి కోరుకుంటాడు. అందరికి మర్యాద ఇచ్చే వ్యక్తి. ఈ సినిమా ప్రవీణ్‌కు మంచి బ్రేక్ తీసుకరావాలని అనుకుంటున్నాను. ఈ సినిమాను వినోదమే ధ్యేయంగా నిర్మించిన నిర్మాతకు అభినందనలు. ఈ సినిమాలో నటించిన అందరికి మంచి గుర్తింపు తీసుకరావాలని కోరుకుంటున్నాను. నవ్వు ఎప్పుడూ పోస్ట్‌పోన్ చేయకూడదు. థియేటర్ అంతా ఓ ఫ్యామిలీలా కలిసి ఈ సినిమాను ఎంజాయ్ చేయాలి అన్నారు.

నిర్మాత జనార్థన్ మాట్లాడుతూ " ఈ సినిమాకు కథే హీరో.. మంచి కథను దర్శకుడు చాలా బాగా తెరకెక్కించాడు... నటుడు ప్రవీణ్, వైవా హర్ష.. ఇలా అందరం కలిసి బకాసుర రెస్టారెంట్‌లో మంచి డిష్‌ను ప్రిపేర్ చేశాం. అందరికి మా డిష్. అంటే మా సినిమా నచ్చుతుందని అనుకుంటున్నాను. మా సినిమాను దిల్ రాజు బ్యానర్ ఎస్‌వీ ద్వారా విడుదల చేస్తున్నాం " అన్నారు.

దర్శకుడు ఎస్ జే శివ మాట్లాడుతూ " విరూపాక్షకు దర్శకత్వ శాఖలో పనిచేశాను. ఆ సినిమా వల్లే నేను దర్శకుడినయ్యాను. ఆ సినిమా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. నా గురించి మా అన్నయ్య నిర్మాతగా మారాడు. ఈ కథకు మంచి సంగీతం కుదిరింది. వికాస బడిస భవిష్యత్‌లో పెద్దసంగీత దర్శకుడవుతాడు. ప్రవీణ్ మా కథను ఒప్పుకోవడం ఈ సినిమా రూపొందడానికి ప్రధాన కారణం.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southinditimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756